నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 16, మే 2026 | 16 పేజీలు




# భగ్గుమన్న.. చమురు ధరలు

- అన్నింటిపై పడనున్న ధరల ప్రభావం
- రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్న ధరలు
- ధరల పెంపుపై రాజకీయ పక్షాల పెదవి విరుపు
- ముందుగా ఊహించిందే జరిగిందంటూ విమర్శలు
- ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు




## భారమైన పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ప్రతి ఒక్కరూ ఊహించినట్లుగానే జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని రాజకీయ పక్షాలు, ప్రజలు చర్చించుకున్నారు. అనుకున్నట్లుగానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మరోసారి భారం మోపింది. ఇప్పటికే పెరిగిన ధరలతో జీవనం అస్తవ్యస్తంగా తయారైన క్రమంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యులపై మోయలేని భారాన్ని మోపింది. అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా ధరలు పెరుగుతాయని యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి చర్చలు కొనసాగుతున్నాయి.

ముందుగా గ్యాస్ ధరలను పెంచారు. గృహ సంబంధమైన గ్యాస్ ధరలతో పాటు వాణిజ్య పరమైన గ్యాస్ ధరలను కూడా విపరీతంగా పెంచడంతో తీవ్ర ప్రభావాన్ని చూపాయి. హోటల్స్ నిర్వహించలేక మూత పడ్డాయి. కొందరు హోటల్స్ నడుపుతున్నప్పటికీ భోజనాలు, వివిధ రకాల టిఫిన్స్ ధరలను పెంచి హోటల్స్ నడుపుతున్నారు. చాలా చోట్ల హోటల్స్ మూతపడిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాహనదారులకు పాలు పోను పరిస్థితి నెలకొంది. లీటరుకు మూడు రూపాయలు పెంచడంతో భారం పడిందని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, గ్యాస్ ధరల పెంపుతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న, ఆర్థిక భారంతో సతమతమవుతున్న ప్రజలపై

2 లో..

# ఊసేలేని.. రాజీవ్ యువ వికాసం

### ఏడాది గడిచినా లబ్ధిదారులకు అందని మంజూరి పత్రాలు

- యువవికాసం అమలుపై నీలి నీడలే
- లబ్ధిదారులకు తప్పని నిరీక్షణలు
- యువ వికాసం ఆశలు అడియాసలేనా
- మంజూరి పత్రాల పంపిణీ వాయిదాకే పరిమితం
- లబ్ధిదారుల నుంచి 39 వేల దరఖాస్తులు..
- గ్రౌండింగ్‌పై స్పష్టత లేక యువతలో పెరుగుతున్న గందరగోళం

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంకా కార్యరూపం దాల్చకపోవడంతో వేలాది మంది నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. గత ఏడాది జూన్ 2న ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేస్తామని హడావుడిగా ప్రకటనలు చేసిన ప్రభుత్వం,

2 లో..






2వ పేజీలో..

## మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మే 15**

ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోజిల్లా అధికారులతో ప్రభుత్వం ప్రాధామ్య పథకాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేసేందుకు గాను మండలాల ప్రత్యేక అధికారులు మండలాలకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లు ఎక్కువగా పెండింగ్ ఉన్న కేంద్రాలను సందర్శించి కారణాలను విశ్లేషించాలని, లారీలు, హమాలీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నూటికి నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని, గ్రౌండింగ్ కాని వాటిని రద్దుచేసి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ వేగవంతంచేయాలి ఎల్3 నుండి ఎల్1 కు వచ్చే కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి. జూన్ 2న నిర్వహించనున్న లక్ష గృహప్రవేశాల

## హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

**హుజూర్ నగర్ క్రైమ్, మే15, ప్రభాతవార్త:** ప్రేమించిన ప్రియురాలు మరొకరికి దగ్గరవుతుందని బావించి ఆ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటనలో నేరస్థుడు తోపాటు హత్య కు సహకరించిన మరో ముగ్గురుకి జీవిత ఖైదు విధిస్తూ హుజూర్‌నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి

2లో..

## భగ్గుమన్న చమురు ధరలు

**మొదటి పేజీ తరువాయి..**

మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్లు పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచి మరింత భారాన్ని మోపటం తో పాటు ప్రశాంతమైన జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు అమల్లోకి రావడంతో ఒక్కసారిగా వాహనదారులు, రాజ కీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం అనుకున్న పని చేసిందని ఆరోపి స్తున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ధరలు పెంచకుండా నిలిపివేసి ఎన్నికల్లో లబ్ది పొందిన అనంతరం ధరలు పెంచి ప్రజలకు అన్యాయం చేసిందని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, వామ పక్షాలైన సిపిఎం, సిపిఐ తదితర పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ధరల పెంపు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు అంటున్నారు. ముఖ్యంగా రవాణా రంగంపై ప్రభావం చూపడంతో బస్సు చార్జీలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదని అంటున్నారు. పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాలు ఉన్న నేపథ్యంలో చార్జీలు పెంచక తప్పదు. లేనిపక్షంలో మరింత నష్టపోయే ప్రమాదం ఉంటుంది. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం కాబోతున్నాయి. దుక్కులు దున్నాలంటే రైతులు ట్రాక్టర్లను, యంత్రాలను ఉపయోగిస్తారు. ఈ క్రమంలో డీజిల్ అవసరం ఎంతగానో ఉంటుంది. పెట్టుబడి మరింత పెరుగుతుంది. వ్యవసాయ రంగంపై కూడా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఎరువుల తయారీ ఖర్చు కూడా పెరుగుతుంది. రవాణా ఖర్చు పెరగడంతో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. పాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. రవాణా ఖర్చు ఎప్పుడైతే పెరుగుతుందో ప్రతి వస్తువు ధర పెరగడంపై ప్రభావం చూపుతుంది. ఆటో, క్యాబ్ చార్జీలు కూడా పెరుగుతాయి. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ ప్రకారము దేశంలో ప్రతి వందమందికి రోజుకు సగటున 10.4 లీటర్ల పెట్రోల్ ఖర్చు అవుతుంది. డీజిల్ విషయానికొస్తే 21 లీటర్లు అవుతుంది. ఒక్కొక్క రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ వినియోగము ఒక్కోరకంగా ఉంటుంది. హార్మోజ్ జలసంధిలో మొదలైన చమురు సరఫరా సంక్షోభం ఇంకా మందుతూనే ఉంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావము పెట్రోల్ డీజిల్ ధర పెరుగుదలతో పాటు ప్రతి ఒక్కరూ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. చమురు దిగుమతులు తగ్గిపోవడంతో ధరలు పెంచక తప్పదం లేదు. రూపాయి విలువ పతనమవుతుంది. ధరలు పెరగడంతో మంత్రుల కాన్వాయ్ తగ్గించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి తో సహా పలువురు మంత్రుల కాన్వాయ్ తగ్గించేందుకు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు కారణమయ్యాయి. ఈ ప్రభావం అన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు, మంత్రుల కాన్వాయ్ తగ్గింపు పై ప్రభావం చూపుతుంది. పొదుపు పాటించక తప్పదు. అవసరమైతే ప్రజలు ప్రయాణాలను తగ్గించుకోవాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హోం చేయాలి. ధరలు పెరగడంతో పలు కంపెనీలకు తిప్పలు తప్పడం లేదు. పెయింట్స్, సిమెంటు, కెమికల్స్, ఎయిర్ లైన్స్, లాజిస్టిక్స్ తదితర రంగాలు దెబ్బతింటాయి. కంపెనీల ఖర్చులు కూడా పెరుగుతాయి. విమానాల్లో వాడే జెట్ ఫ్యూయల్ క్రూడ్ ఆయిల్ నుంచి వస్తుంది. దీంతో విమాన టికెట్ల ధరలు పెరుగుతాయి. చమురు ధరల పెరుగుదల ఎయిర్ లైన్స్ పై కూడా పడుతుంది. నాలుగు సంవత్సరాలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకుండా ఉన్న ధరలతోనే కొనసాగి స్తున్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరగడం దేశానికి కావలసినంత చమురు సరఫరా కాకపోవడం ధరల పెరుగుదలకు కారణమైంది. ఈ ధరల పెరుగుదల అన్ని రంగా లపై ప్రభావం చూపుతున్నందున దేశవ్యాప్తంగా ప్రజలతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులు బగ్గుమం టున్నారు. ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. చమురు సంస్థల నిర్వాహకులు ఇప్పటికే నష్టాల్లో కొనసాగిస్తున్నా మని ఇక నష్టాలను భరించలేమని తేల్చి చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి కూర్చుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న కూరగాయలు, నిత్యవసర వస్తువులు, ఎరువులు, విత్తనాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం సామాన్యుల జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తుంది. ధరలు తగ్గించాలని రాజకీయ పక్షాలు వరుస ఆందోళనలు చేపట్టి కేంద్ర ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.

## ఊసలేని రాజీవ్ యువ వికాసం

**మొదటి పేజీ తరువాయి..**

ఏడాది కావస్తున్నా అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో యువత ఎదురు చూపులు కొనసాగుతూనే ఉన్నాయి. వ్యవసా యం, అనుబంధ రంగాలు, చిన్నతరహా పరిశ్ర మలు, సేవారంగాల్లో యువతను స్వయం ఉపాధి వైపు మళ్లించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువత నుంచి మీ సేవ కేంద్రాల ద్వారా భారీ సంఖ్యలో దరఖాస్తులు స్వీకరిం చారు. అయితే లబ్దిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత కూడా గ్రౌండింగ్, బ్యాంకు రుణాలు, సబ్సిడీ విడుదల, యూనిట్ల స్థాపన వంటి అంశా లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు రాకపోవడంతో పథకం ఫైళ్లకే పరిమితమైందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**జిల్లాకు కేటాయించిన యూనిట్లు ఇవే...**

జిల్లాలో మొత్తం 10,582 యూనిట్లు మంజూరు చేసినట్లు అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే ఇందుకోసం ఏకంగా 39,161 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వర్గానికి 3,644 యూనిట్లు కేటాయించగా 10,209 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్టీ వర్గానికి 1,250 యూనిట్లు ఉండగా 2,536 దరఖా స్తులు వచ్చాయి. బీసీ వర్గానికి 4,295 యూని ట్లు కేటాయించగా 23,578 మంది దరఖాస్తు చేశారు. ఈబీసీ కింద 1,044 యూనిట్లకు 2,577 మంది దరఖాస్తు చేసుకున్నారు. ముస్లిం మైనార్టీలకు 269, క్రిస్టియన్ మైనార్టీలకు 80 యూనిట్లు కేటాయించారు.యూనిట్ల విలువ ఆధారంగా చూస్తే రూ.50 వేల లోపు 3,540 యూనిట్లు, రూ.50 వేల నుంచి రూ.1 లక్ష లోపు 2,585 యూనిట్లు, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల లోపు 2,260 యూనిట్లు మంజూరయ్యాయి. రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల మధ్య 1,290 యూనిట్లు కేటాయించగా, అందులో రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల మధ్య 496 యూనిట్లు, రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల మధ్య 411 యూనిట్లు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.ప్రభుత్వం ప్రకటించిన రాయితీ రుణాలతో స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశతో యువత పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు.

**లబ్దిదారులకు తప్పని ఎదురుచూపులు...**

ఎంపికైన లబ్దిదారులు గత సంవత్సరం నుంచే మంజూరి ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ప్రకటించిన తేదీలు వరుసగా వాయిదా పడుతుండటంతో యువతలో అసహనం పెరుగుతోంది. ఇప్పటికే గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యూనిట్లు మంజూరు చేసిన అనేక మంది లబ్దిదారులకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల కాకపోవడంతో వారు ఇబ్బం దులు ఎదుర్కొన్న ఘటనలు జిల్లాలో ఉన్నాయి. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం పథకం కూడా అదే పరిస్థితికి చేరుకుంటుందే మోనన్న అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. మంజూరి పత్రాలు ఇస్తామని చెప్పి ప్రక్రియను నిలిపివేయడంతో ప్రభుత్వం కేవలం ప్రచారానికే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపికైన లబ్దిదా రులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అధికారు లను సంప్రదిస్తున్నా సరైన సమాధానాలు లభించడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రౌండింగ్ పూర్తి చేసి రుణాలు విడుదల చేస్తేనే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని నిరు ద్యోగ యువత అభిప్రాయపడుతోంది. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను వేగవంతం చేసి, ఎంపికైన లబ్దిదా రులకు మంజూరి పత్రాలు అందజేసి, రుణాలు విడుదల చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. లేకపోతే వేలాది కుటుంబాల ఆశలు అడియాసలుగా మిగిలిపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

## మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

**మొదటి పేజీ తరువాయి..**

కార్యక్రమానికి జిల్లాకు 6 వేల ఇళ్ల లక్ష్యం కేటాయించబడిందని, నిర్దేశించిన సమయానికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్స వాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీటర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను పూర్తిచేయాలని తెలిపారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులపై మండలాల వారీగా లేబర్ రిపోర్టులు సేకరించాలని ,జీపీ భవనాలు, వీవో భవనాలు, సీసీ రోడ్లు, స్కూల్ కాంపౌండ్ వాల్స్, అగ్రికల్చర్ గోదాములు, ఫుడ్ కోర్ట్ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 32 ప్రకారం ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగులకు అవకాశం కల్పించాలని,బదిలీలలో ఎలాంటి సమస్యలకు అవకాశం ఇవ్వకుండా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు నెలలో కనీసం 15 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు త్వరితగతిన అమలయ్యేలా పర్యవేక్షించాలని చెప్పారు. కాగా ప్రభుత్వ కార్యాలయాల పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఐ టూల్స్‌ను ఎలా వినియోగించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ,జిల్లా అధికారులు హాజరయ్యారు.

## హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

**మొదటి పేజీ తరువాయి..**

డాక్టర్ పి శివరామ్ ప్రసాద్ శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన రెడపంగు కోటేశ్వర రావు అదే గ్రామానికి చెందిన యువతి తో ప్రేమలో పడి ఆమెను వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకున్నాడు. ఉద్యోగ అన్వేషణ లో బాగంగా కంప్యూటర్ శిక్షణ కొరకు హైదరాబాద్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చార్ల వెంకటేశ్వర్లు అనే ఆటో డ్రైవర్ కోటేశ్వర రావు ప్రేమించిన యువతి తో సన్నిహితంగా ఉంటున్నాడు . ఇది గమనించిన గ్రామానికి చెందిన రెడపంగు శ్రీహరి, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు కోటేశ్వరరావు కి విషయం చెప్పారు. దీంతో కోటేశ్వర రావు గ్రామానికి చేరుకుని తన మిత్రులతో కలిసి వెంకటేశ్వర్లు ను హత్య చేయడానికి తనతో సహకరించమని కోరగా అందుకు వారు అంగీకరించారు. హత్య చేయడానికి నలుగురు కలిసి పథకం రూపొందించారు.అందులో బాగంగా 2016 ఏప్రిల్ 15 వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో కోటేశ్వర రావు మిత్రుల్లో ఒకరైన రెడపంగు శ్రీహరి గ్రామంలో ఉన్న వెంకటేశ్వర్లు కు ఫోన్ చేసి మేళ్లచెరువు నుంచి రామాపురం కు ఫ్రిజ్ తీసుకు రావడానికి ఆటో కిరాయికి కావాలని అడిగాడు. అందుకు అంగీకరించి న వెంకటేశ్వర్లు ఆటోను కిరాయికి తీసుకువెళ్ళాడు . హంతకులు నలుగురు పన్నిన పన్నాగం లో భాగంగా కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి వెంకటేశ్వర్లు కు తాపించి అతను మత్తులోకి జారుకున్న తర్వాత హత్య చేయాలనే నిర్ణయించుకున్నారు. అందుకోసం ముందుగానే మత్తుమాత్రలు కలిపిన కూల్ డ్రింక్ శ్రీహరి తన వద్ద ఉంచుకొని మేళ్లచెరువు కు బయలుదేరారు.అదే ఆటో ను రెడపంగు కోటేశ్వరరావు, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు మోటార్ సైకిల్ పై ఫాలో అయ్యారు.చార్ల వెంకటేశ్వర్లు ఆటో లో రెడపంగు శ్రీహరి రామాపురం నుండి మేళ్లచెరువు కు బయలుదేరారు.అక్కడి నుండి తిరిగివస్తు శ్రీహరి మద్యం సేవించి రెడపంగు వెంకటేశ్వర్లకు మత్తుమందు కలిపిన కూల్ డ్రింక్ ను త్రాగించాడు.తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో రేవూరు గ్రామ శివారులో నిర్మానుష్య ప్రదేశంలో తనకు వాంతి వస్తున్నదని శ్రీహరి ఆటోని ఆపమని కోరాడు.వెంకటేశ్వర్లు రోడ్డు పక్కన ఆటోను నిలిపిఉంచాడు. ఇదే అదునుగా భావించి ఆటో ను ఫాలో అవుతున్న రెడపంగు కోటేశ్వరరావు,పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు ఆటో వద్దకు వచ్చి మత్తులో ఉన్న వెంకటేశ్వర్ల ను బలవంతంగా ఎన్నెస్పీ కాల్వ వద్దకు తీసుకువెళ్లి రాళ్లతో అతని మర్మాంగాలపై మరియు శరీరంలో ఇతర భాగాలపై తీవ్రంగా కొట్టి, కోటేశ్వరరావు తనతో తెచ్చుకున్న తాడును మెడ చుట్టూ బిగించి అందరూ కలిసి హత్య చేశారు. అనంతరం ఆటోలో శవాన్ని తీసుకొని వెళ్లి భీమా సిమెంట్ క్వారీ వద్ద ఆటోను వదిలేసి క్వారీలో శవాన్ని పడేసి వెళ్ళిపోయినారు. వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మీ నృపతి తన కుమారుడు ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్లో సంప్రదించగా అరగంటలో ఇంటికి వస్తానని మొదటిగా చెప్పిన వెంకటేశ్వర్లు తర్వాత తన సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో రాత్రి కావడంతో ఎటువంటి ఫిర్యాదు చేయకుండా ఉండిపోయాడు. మరుసటి రోజు ఉదయం రేవూరు గ్రామానికి చెందిన రైతులు భీమా సిమెంట్ ఫ్యాక్టరీ క్వారీ వద్ద ఒక ఆటో ఉన్నదని దాని పక్కన ఒక యువకుడి శవం పడి ఉన్నదని పలువురికి చెప్పగా ఆ విషయం తెలుసుకున్న లక్ష్మీ నృపతి నేర స్థలానికి వెళ్లి శవం తన కుమారుడిదేనని నిర్ధారించుకొని మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినాడు. తండ్రి ఫిర్యాదు అనుసరించి అప్పటి హెడ్ కానిస్టేబుల్ సైదా అనుమానస్పద కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో రెడపంగు కోటేశ్వరరావు, రెడపంగు శ్రీహరి, పెరిమి మహేష్, కొత్తపల్లి నాగ సైదులు హత్యకు పాల్పడినట్లుగా నిర్ధారణ కావడంతో ఆ నలుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసి అప్పటి కోదాడ రూరల్ సీఐ రవి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. సాక్షుల సుదీర్ఘ కాల విచారణ అనంతరం నలుగురు నిందితులపై నేరం నిరూపణ కావడంతో హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ పి శివ రామ ప్రసాద్ హంతకులు నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు నిందితులు ఒక్కొక్కరు వెయ్యి రూపాయలను జరిమానా గా చెల్లించాలని ఆదేశించారు . జరిమానా చెల్లించని పక్షంలో 15 రోజుల సాధారణ జైలు అనుభవించాలని న్యాయమూర్తి శివ రామ్ ప్రసాద్ తన తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బకోటిరెడ్డి వాదించగా సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో లైజన్ ఆఫీసర్లు ఆరుట్ల వెంకన్న, శ్రీకాంత్ ప్రాసిక్యూషన్ కు సహకరించారు.

# ఐదుగురు గంజాయి రవాణా నిందితుల అరెస్ట్

### లక్ష విలువైన 2 కేజీల గంజాయి,1 బైక్ , 2కత్తులు,3సెల్ ఫోన్ లు స్వాధీనం

### డిఎస్పీ కె శివరాం రెడ్డి




**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త ,మే15,** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు నిందితులను కనగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం నల్లగొండ డిఎస్పీ కె శివరాం రెడ్డి కేసు కు సంబందించిన వివరాలు మీడియా సమావేశం లో వెల్లడించారు.డిఎస్పీ వివరాల ప్రకారం కనగల్ లో జి.ఎల్ గార్డెన్ సమీపంలోని నిర్జనప్రదేశంలో ఐదుగురు వ్యక్తులు గంజాయి ని సేవిస్తూ , విక్రయం చేస్తున్నట్లు గురువారం కనగల్ పోలీసు స్టేషన్ కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న యస్ఐ కే రాజీవ్ రెడ్డి తన సిబ్బందితో అక్కడికి వెళ్ళి వారిని అదుపులోకి తీసు కున్నారు. యస్ఐ వారిని అక్కడే విచారించిగా కనగల్ మండలం యాదవెల్లి గ్రామానికి చెందిన బొడ్డు చందు, కానుగు సాయిరామ్ , జిల్లా చందు , చాడ క్రాంతికుమార్, బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్ లు గత మూడు నెలలుగా హైదరాబాదులోని దూల్ పేట మన్నీ అనే మహిళ నుండి గంజాయి ని కొనుగోలు చేసి మండలంలో విక్రయిస్తున్నట్లు నేరం అంగీకరించారు. వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనంలో దాచిన 2.2 కేజిల గంజాయి తో పాటు మూడు సెల్ ఫోన్ లు,2కత్తులు స్వాదీనము చేసుకుని వారిని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ కె శివరాం రెడ్డి తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు ను అరికట్టడానికి మిషన్ పరివర్తన ఆపరేషన్ తో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు .అందులో బాగంగానే మత్తు పదార్థాలు నిర్మూలనకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోన్ నం 8712670266 తో గంజా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ తెలి పారు. జిల్లాలోని ప్రజలు డ్రగ్స్ విక్రయాలు,దందాలు నిర్వహించే వారి సమాచారాన్ని తెలపాలని వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. చండూర్ సిఐ టి రాము పర్యవేక్షణలో గంజాయి విక్రయదారులను పట్టుకున్న ఎస్ ఐ కే రాజీవ్ రెడ్డి సిబ్బంది రమేశ్, సురేష్, విజయ శేఖర్, రవీందర్ రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్ రెడ్డి, గోపి లను డియస్పి కె.శివరాం రెడ్డి అభినందించారు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

### పుస్తక సమీక్ష, పుస్తక ప్రదర్శన, రచయితలకు సన్మానం



**నల్గొండ టౌన్ మే 15, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ యందు పుస్తక ప్రదర్శన పుస్తక సమీక్ష, పుస్తక విరాళం, మరియు నల్లగొండ ప్రాంతానికి చెందిన కవులు రచయితలకు సన్మాన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ ఎస్ రాజారామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పుస్తక ప్రదర్శన మరియు ఉత్తమ గ్రంథాలయ సందర్శకుల కళాశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గన్ శ్యామ్ మాట్లా డుతూ.. విద్యా వారోత్సవాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రంథాలయ ప్రాముఖ్యత మరింత పెరుగుతుందన, విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేయడం నేర్చుకొని తద్వారా సమాజ అభ్యున్నతికి రచయితల పాత్ర ఎంత ముఖ్యమో అర్థం చేసుకుంటారని తెలిపారు. నల్గొండ ప్రాంతానికి చెందిన కవులు మరియు రచయితలు మేరెడ్డి రెడ్డి యాదగిరిరెడ్డి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మునాసు వెంకన్న అంబటి వెంకన్న మరియు భాను శ్రీ కొత్వాల్ తమ రచించిన రచనల పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. కవులు రచయితలు సాధారణ ప్రజల సమస్యలను తమ కలంతో ప్రపంచానికి తెలియజేస్తారని, వారి రచనలు సమాజంలో మార్పుకు దోహదపడతాయని తెలిపారు. అంబటి వెంకన్న మాట్లాడుతూ.. రచయితలను గౌరవించడం ద్వారా మనం సాహిత్యానికి, సంస్కృతికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని ఇది భవిష్యత్ తరాలకు సాహిత్య విలువలను తెలియజేసే మంచి అవకాశం అని తెలియజేశారు. మునాసు వెంకన్న మాట్లాడుతూ.. గ్రంథాలయాలను దేవాలయాలుగా భావించి, రచయితలను గౌరవించినప్పుడే సమాజం సుసంపన్నం అవుతుంది అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. కళాశాల విద్యా కమిషన్ ఆదేశాల మేరకు ఈ వారవత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా శుక్రవారం గ్రంథాలయ శాఖ తరపున పుస్తక ప్రదర్శన పుస్తక విరాళం పుస్తక సమీక్ష నూతన పుస్తకాల ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ రాజారామ్ రచించిన నూతన పుస్తక ఆవిష్కరణ కూడా చేశారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ రాజారామ్ మాట్లాడుతూ.. విద్య అనేది సమాజ అభివృద్ధికి మూలాధారం అని, పుస్తకాలు జ్ఞానానికి నిలయాలు అయితే, రచయితలు ఆ జ్ఞానాన్ని సమాజానికి అందించే దీప స్తంభాలు అని తెలిపారు. విద్యా వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయంలో కవులు రచయితలకు సన్మానం నిర్వహించడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అని, ఇది రచయితల సేవలను గౌరవించడం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించే ఒక ఉత్తమ కార్యక్రమం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మల్లేశ్వరి, ప్రొఫెసర్ అరవింద, డాక్టర్ వసంత, డాక్టర్ దయానంద్, డాక్టర్ సరిత, డాక్టర్ సునీత, రామ్ రెడ్డి, మల్లికార్జున్, శంకర్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ మారోజు వీరన్న 28వ వర్ధంతి సభలను ఘనంగా జరుపుకుందాం

### ఇటుకులపహాడ్ లో 150 మంది అమరుల వర్ధంతి సభల కర పత్రాల ఆవిష్కరణ

**శాలిగౌరారం, ప్రభాతవార్త .మే 15** కామ్రేడ్ మారోజు వీరన్న తో పాటు కుల వర్గ నిర్మూలన పోరు బాటలో అమరులైన 150 మంది కామ్రేడ్స్ వర్ధంతి సభలను అమరుల వారోత్సవ సభలుగా జరుపుకుందాం అనే కరపత్రాన్ని మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలోని పిడిఎస్యు మాజీ రాష్ట్ర కార్యదర్శి నల్ల జగదీష్ విగ్రహం ముందు ఆవిష్కరరించారు.ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ. బిసిపి నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇండియా విప్లవోద్యమ రథసారథి మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ మారోజు ఒకవైపు కుల నిర్మూలన కోసం కుల అస్తిత్వ ఉద్యమాలను వర్గ నిర్మూలన కోసం వర్గ సంఘాలను ఈ రెండు ఉద్యమాలను ఏకతాటిపై తీసుకువచ్చి మారోజు వీరన్న మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో మొదలై తెలంగాణలో మేమెంతమందిమో మాకంత వాటా నినాదంతో తెలంగాణ మహాసభను స్థాపించి కుల నిర్మూలన కోసం కుల అస్తిత్వ ఉద్యమాలను వర్గ నిర్మూలన కోసం వర్గ సంఘాలను నిర్మించి కుల నిర్మూలన కోసం వర్గ సంఘాలను నిర్మించి కుల నిర్మూలన చైతన్యాన్ని పెంపొందించి అనగారిని కులాల ఐక్య దండోరా మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేశాడు.ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ.బి ఎమ్ ఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశి రామ్ మాదిగ బహుజన కూలి రైతు సంఘం.జిల్లా నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నల్గొండ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి, బూరుగు సత్తయ్య,ఇటుకులపాడు గ్రామ నాయకులు అక్కినపల్లి శ్రీరాములు,మూసి ప్రాజెక్టు మాజీ చైర్మన్ సాధుర నర్సయ్య పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి

**గరిడేపల్లి, మే 15, ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు బావి లో పడి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం గరిడేపల్లి మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మంగాపురం గ్రామానికి చెందిన గుండు అంజయ్యకు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు గుండు సాయి (14) నేరేడుచర్ల లోని గురుకుల పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్నాడు. పరీక్షలు పూర్తి కావడంతో వేసవి సెలవులు రావడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మృతుడు సాయి తన స్నేహితులతో కలిసి ముంజకాయలకు వెళ్లారు. అనంతరం అక్కడే ఉన్న బాణోతు రామచంద్ర బావిలో ఈతకు దిగారు.మృతుడు సాయి కి ఈత రాకపోవడంతో బావిలో మునిగి చనిపోయాడు. మృతుని తండ్రి గుండు అంజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 15**



ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగులును వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు నార్కెట్‌పల్లి పట్టణంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది, నాణ్యమైన బస్తాలను కూడా రైతులకు అందిచలేకపోతుందని, చిరిగిన బస్తాలలో ధాన్యాన్ని నింపడం వలన తూకం తక్కువ వచ్చి రైతులు నష్టపోతున్నారని ఆవేదనం వ్యక్తం చేశారు.క్వింటాలుకు ఐదు రూపాయల చొప్పున ధాన్యం నిల్వ ఉంచినందుకు రైతుల నుంచి వసూలు చేస్తున్నారని,లారీ యజమానులు వెయిటింగ్ చార్జ్ కింద బస్తాకు నాలుగు రూపాయలు వసూలు చేస్తున్నారని,రైసు మిల్లర్లు రెండు కేజీలు తరుగు తీస్తూ రైతుల ఉసురుతీస్తున్నారని వాపోయారు. ఈ ప్రభుత్వం రైతులను నిలువునా ముంచుతుంది, ఇంకా యాభై లారీల ధాన్యం కల్లాలో ఉన్నది, వర్షం వచ్చి ధాన్యం తడిచే అవకాశం ఉన్నది, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. అనంతరం రైతులకు మజ్జిగ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్,ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్,మండల ప్రధాన కార్యదర్శి నోముల రాజు,బిళ్ళకంటి శ్రీకాంత్, సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్, ఒకటవ వార్డు మెంబర్ వడ్డెగోని రామలింగం, యవ నాయకులు పాలకూర రమేష్,పసునూరి సంపత్,పానుగల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న హుండీల లెక్కింపు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 15**

ప్రసిద్ధ నలగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో,భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈనెల 19వ తేదీన స్వామివారి మహా మండపంలో, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్. మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**త్రిపురారం, మే 15. ప్రభాతవార్త:.**

మంచి పుస్తకం మంచి స్నేహితుడి తో సమానమని మానసిక వికాసానికి వ్యక్తిత్వ పరివర్తనకు పుస్తక పఠనం దోహదం చేస్తుందని దాని ద్వారా సామాజిక స్పృహ కలకటంతో పాటు మెదడుకు మేతను అందించి విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవం, పుస్తక పఠనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచారన్నారు. విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాల లోని విషయ సంగ్రహణతో పాటు వివిధ రకాల పుస్తకాలను చదవడం వల్ల వారికి కావాల్సిన విజ్ఞానాన్ని పొందవచ్చున్నారు. వార్తా పత్రికలు చదవడంతోపాటు సమకాలీన సమస్యలపై ప్రచురితమైన వార్తా కథనాలను చదువుకొని నోట్స్ తయారు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ ద్వారా



ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆచార్య జయశంకర్ బడి బా ట కార్యక్రమంలో డ్రాప్ అవుట్స్ తో పాటు విద్యావంతులు, ప్రజా భాగస్వామ్యంతో అర్హులైన విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల పటిష్టతతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, సత్యనారాయణ, వెంకట్, వీరారెడ్డి, మాలోతు దశరథ నాయక్,సీనయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దబడతారు

**త్రిపురారం, మే 15. ప్రభాతవార్త:.**

స్వశిక్షితులైన ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ విద్యను ప టిష్ట పరచడంలో భాగంగా నిర్దేశించిన విద్యా ప్రణాళిక ప్రకారం విద్యార్థులపై వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మంచి ఫలితాలను సాధించి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతా రని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకు గాను తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో నగదు పురస్కారాన్ని అందించారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 552/600 మార్కులు సాధించిన మంచాల సాయి వర్ష, కొమరాజుల నవ్య లు పదివేల నగదు, పురస్కారం, జ్ఞాపిక ప్రశంస పత్రాలు అందుకున్న సందర్భంగా వారిని ఉపాధ్యాయ బృందంతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణ, సమయపాలన ఆధునీకరించిన పాఠ్యాంశాలతో పాటు సామాజిక స్పృహతో కూడిన పలు అంశాలను బోధించడంతోపాటు విద్యార్థులను సబ్జెక్టు వారీగా ప్రత్యేక శ్రద్ధతో నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయడంతో పాటు



పునఃచరణ తరగతులు, ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సంబంధం చేయడంతో పాటు ఒత్తిడి లేని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూ పదుస్తులు,మధ్యాహ్న భోజన పథకం తదితర సౌకర్యాలను కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మంచి ఫలితాలను సాధించి భవిష్యత్తులో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్ వార్త

## యూనియన్ ఆధ్వర్యంలో వై టి పి ఎస్ సీఈ రమేష్ బాబు కు ఘన సన్మానం



**దామరచర్ల, మే 15 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వై టి పి ఎస్ )లో 3వ యూనిట్ సిఓడి ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున నాయకులు వై టి పి ఎస్ స్టేజ్ 2 చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించారు. 4000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థం గల వై టి పి ఎస్ లో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థం గల ఐదు యూనిట్ లను నిర్మిస్తున్నారు. వీటిలో ఇప్పటికే యూనిట్ 1,2, 4 వ,యూనిట్లు నిర్మాణం పూర్తి చేసుకుని విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుండగా, రెండు రోజుల క్రితం మూడవ యూనిట్ సి ఓ డి పూర్తిచేసుకుని ఉత్పత్తి ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావటానికి ముందుండి నడిపించిన సీఈ రమేష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు రమేష్, స్టేజ్ 2 రీజినల్ ప్రెసిడెంట్ చిలుముల శివ, కార్యదర్శి ధారా ప్రసాద్, సంఘం సభ్యులు పాల్గొన్నారు

## సరస్వతి పుత్రుడిని సన్మానించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, మే 15:**



అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన రైతు బుర్రి కృష్ణ జ్యోతి కుమారుడు బుర్రి సందీప్ యాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యానభ్యసించి ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 538 మార్కులు సాధించి అనుముల మండల ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గ్రామానికి విచ్చేసి బుర్రి సందీప్ ని అభినందించి శాలువ తో సన్మానించి, టోకెన్ అఫ్ అప్రిసియేషన్ కింద నగదు పారితోషికాన్ని అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ చిన్న రైతు కుటుంబం లో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ మండలం లోనే ఉత్తమ మార్కులు తెచ్చుకొని కన్న తల్లిదండ్రుల, చదువు చెప్పిన ఉపాధ్యాయుల, పుట్టిన ఊరు కి పేరు తెచ్చిన బుర్రి సందీప్ ని ప్రత్యేక అభినందనలు తెలిపి, భవిష్యత్ లో మరింత కష్టపడి చదివి ఐఏఎస్ అవ్వాలన్న తన ఆశయాన్ని నెరవేర్చుకోవాలని అభిలాషించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి ముత్తయ్య యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన మల్లేష్ యాదవ్, శీలం శేఖర్, నడ్డి సైదులు, కట్టెబోయిన సైదులు, రవి, శంకర్, కాంసాని పెద్ద నాగయ్య యాదవ్, కాంసాని అంజయ్య, పుట్ట విజయ్ ముదిరాజ్, మన్నెంకోటి, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు

## వరి కొయ్యలను కాల్చితే పర్యావరణానికి హాని

**మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి**

**గుర్రంపోడు, మే 15, ప్రభాతవార్త:**



వరి కొయ్యలను కాల్చితే నేలలోని సేంద్రీయ పదార్థాలు, పోషకాలు నశిస్తాయని, వరి కోతల అనంతరం కోయలను పొలాల్లో కాల్చడం, ఇలా చేయడం వలన భూసారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి హానికరమని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు. వరి కోయలను కాల్చితే నేలలోని సేంద్రీయ పదార్థాలు, పోషకాలు నశిస్తాయని, నేలలో ఉండే వానపాములు, సూక్ష్మజీవులు చనిపోతాయని, వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తాయన్నారు. వెలువడే పొగ వల్ల శ్వాస సమస్యలు, దగ్గు, కంటి మండడం, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అంతేకాకుండా పొలంలో గాలి ప్రసరణ, నీటి చొరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి పడిపోతుందని, భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థం తగ్గి, చేదుగా మారుతుందని తెలిపారు. కోతల తర్వాత వరి కోయలను కాల్చకుండా పొలం లోనే ఉంచాలని వ్యవసాయ శాఖ సూచించింది. స్ట్రా చాపర్ లేదా శ్రేడర్ యంత్రంతో అవశేషాలను చిన్న ముక్కలుగా చేయాలని, పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ రోటావేటర్ తో 25 రోజుల్లో రెండుసార్లు దమ్ము చేస్తే వరి కాడలు పాడై వంటకు సేంద్రియ కార్బన్ అందుతుందని, తద్వారా వరి నాణ్యత మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జితేందర్ గౌడ్,మనోజ్ గౌడ్,జ్యోత్స్న, రైతులు తదితరులు పాల్గొన్నారు

## పేద వాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**హాలియా ప్రభాతవార్త మే 15:**

పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ 6వ వార్డులో తక్కెలపల్లి కృష్ణ - మహేశ్వరి దంపతులు నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన తక్కెలపల్లి కృష్ణ కుటుంబం ఎన్నో ఏళ్ల నుంచి సొంత ఇల్లులేక ఎంతో ఇబ్బంది పడుతుంటే గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన ఆయన కల నెరవేర లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వీరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రజా పాలనలో మరెన్నో ఇందిరమ్మ ఇళ్లు లు లబ్ధిదారులకు చేరేలా చేసి ప్రతి పేదవాడి ఇంటి కల నెర వేరేలా చేస్తామన్నారు. కుటుంబ సభ్యులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగరాల యేసు రాజు, చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు, శోభన్, తదితరులు పాల్గొన్నారు

# పిఏసిఎస్‌కు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

**..తహసిల్దార్‌కు వినతిపత్రం**

చండూరు,మే15,ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసిల్దార్ రమాకాంత్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని. ఇందులో భాగంగా తహసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండళ్లను నియమించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని. వెంటనే రాష్ట్రంలోని 908సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ పాలక మండలిలను నియమించాలని గత నెలలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సహకార సంఘంలో 13 మంది సభ్యుల పేర్లను నేడు పాలక పార్టీ కాంగ్రెస్



సభ్యులను అధ్యక్ష, డైరెక్టర్ పదవులలో నామినేట్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నామినేటెడ్ వ్యవస్థకు పూర్తిస్థాయి చట్టబద్ధత లేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243. జెడ్‌హెచ్ ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐకెఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు బండమీది వెంకన్న, తిప్పర్తి రాములు, పల్లె యాదయ్య, బరిగల వెంకటేష్, చెదుబుద్ది ఉషయ్య, పల్లె శంకరయ్య, శివర్ల లింగస్వామి, ఆలేటి జగన్, రైతు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

**...మాజి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్.**



**కొండమల్లేపల్లి,మే15,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైందని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా నాయకులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు40 రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద పడి కాపులు కాస్తున్నా ప్రభుత్వం వారి వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట రెండు కేజీల వడ్లను కట్ చేస్తున్నారని, అదేవిధంగా మిల్లర్లు మూడు కేజీల వడ్లను తరుగు తరుగు పేరిట తీస్తున్నాఅధికారులు స్పందించడం లేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అన్నదాతలకు అపార నష్టం జరుగుతుందని అన్నారు. వర్షాలు పడి పంట తడవకముందే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని వారు సూచించారు. ఇకనైనా ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల యొక్క సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, రామావత్ దస్రునాయక్, వల్లపు రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు

# దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

**...కర్నాటి సుధాకర్**

మర్రిగూడ/గట్టుప్పల్,మే15,ప్రభాతవార్త: విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గట్టుప్పల మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి సుధాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఉపాధిహామీ కార్మికులను కలిసి ఉపాధి రక్షణకై జరుగుతున్న దేశవ్యాప్తంగా గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీచట్టం వచ్చిన తర్వాత వలసలు నివారించ బడ్డాయని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు చేతినిండా పని దొరకడంతో ఆర్థిక వెసులుబాటు కలిగిందని అట్లాంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసివేసే కుట్రకు పూనుకుందని ఉపాధిహామీ రక్షణకై, కుట్రకు వ్యతిరేకంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు, సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, 200 రోజుల పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 వందల రూపాయలు ఇవ్వాలని, ఈ కేవైసీ విధానం ఎత్తివేయాలని అన్నారు. పని ప్రదేశంలో త్రాగునీరు, టెంట్, మెడికల్ వంటి సౌకర్యాలు కల్పించాలని. విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించి కార్మికులందరికీ



ఉచిత బీమా సౌకర్యం కల్పించి, మరణించిన కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఉపాధి కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని. రెండు పూటలా ఫోటో తీసే విధానం (ఫోటో క్యాప్చర్) రద్దు చేసి, ఫీల్డ్ అసిస్టెంట్లను టెక్నికల్ అసిస్టెంట్లను, ఏపీఓలను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో ఉపాధి కార్మికులతో పాటు సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు, కర్నాటి వెంకటేశం, మునుకు బుచ్చిరెడ్డి, పెద్దగాని నరసింహ కర్ణాటక యాదయ్య ఉపాధి కూలీలు శివ దుర్గమ్మ సత్తమ్మ యాదమ్మ నాగమణి, సావిత్రమ్మ, సుగుణమ్మ, పద్మ, కృష్ణవేణి, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## రుణాల దరఖాసుదారులకు నేడు ఇంటర్వ్యూ

మునుగోడు,మే15,ప్రభాతవార్త: 2025 -26 సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో యుగేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.




## భూమికను అభినందించిన సోలిడార్ సంస్థ సభ్యులు

కొండమల్లేపల్లి,మే15,ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సోలిడార్ తెలంగాణ సంస్థ నిర్వాహకులు దార్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ చేయూతతో టెన్త్, ఇంటర్మీడియట్ చదివి అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి భవిష్యత్తులో విద్యాపరంగా తీసుకోవాల్సిన నిర్ణయాలపై పలు సూచనలు చేశారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకై నిరంతరం రాజీ పడకుండా ముందుకు సాగాలన్నారు. తమ సంస్థ ఎంతో మందికి చేయూతనందించి, వారు ఉన్నత స్థాయిలో స్థిరపడేలాగా కృషి చేశామని వివరించారు. అనంతరం పూర్వవిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్, సంస్థ సిబ్బంది చంద్రయ్య, సైదా, సురేష్ కుమార్, పూర్వ విద్యార్థులు తానేష, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా వదిలేసిన రోడ్డును తక్షణమే పూర్తి చేయాలి...

**.... డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి**




**మునుగోడు,మే15,ప్రభాతవార్త:** కల్వకుంట్ల నుండి వెల్మకన్నె వరకు గత రెండు సంవత్సరాల క్రితం మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేశారని రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కట్ట లింగస్వామి మాట్లాడుతూ గతంలో ఉపఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారంగా శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అరకొర నిధులు కేటాయిస్తూ రోడ్డు నిర్మాణము పూర్తికాకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఓట్ల కోసము అడపా దడప పనులను చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఈ రోడ్డు గురించి మాట్లాడకపోవడం, ఎమ్మెల్యేపైన ఒత్తిడి తీసుకురాక పోవడం గ్రామ ప్రజలను విస్మరించడమే అని అన్నారు. ఈ రోడ్డు పూర్తయితే గ్రామానికి బస్సు సౌకర్యానికి అవకాశం ఉందని అంతేకాకుండా పక్క మండలమైన గట్టుప్పల్ వెళ్లడానికి మార్గం సుముకం అవుతుందని తద్వారా వాణిజ్యపరమైన సంబంధాలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి తక్షణమే కల్వకుంట్ల నుంచి వెల్మకన్నె రోడ్డుకు నిధులను కేటాయించి రోడ్డు పూర్తయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను ఏకం చేసి ఎమ్మెల్యే క్యాంపుఆఫీస్ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి కట్ట ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, పిఎన్ఎమ్ నాయకులు పగిళ్ల యాదయ్య, గ్రామ నాయకులు అశోక్, కుక్కల కార్తీక్, ఇరుగుదెండ్ల గణేష్, సాయి తేజ, రామ్ చరణ్, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి, 327 జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త మే 15**

నకిరేకల్ పట్టణం సబ్ స్టేషన్‌లో నిర్వహించిన ,విగిగేది 327 జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కార్మిక పక్షపాతే" కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం "కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచే విధానాలు తీసుకొస్తోంది. గత 12 సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. "కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు కానీ అప్పుల పాలు చేశారు. మన ప్రజా ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది"ప్రస్తుతం మన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు



సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది" "నకిరేకల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం.సాగునీటి పారుదల,విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నాం" ఈ కార్యక్రమంలో ,విగిగేది నాయకులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు

### ప్రొఫెసర్ బెల్లి యాదయ్య ప్రధాన ఆచార్యులు



**నకిరేకల్.ప్రభాతవార్త.మే 15** విద్య వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ మరియు శాఖ గ్రంథాలయం సంయుక్తంగా నిర్వహించిన గ్రంథాల యోత్సవ ఉత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రొఫెసర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ ఒక్కో గ్రంథం ఒక్కో రచయిత మేధస్సులోంచి పురుడుపోసుకున్న జ్ఞానశకలం అని, రచయితల ఆలోచనలు అనుభవాలు పరిశీలనలు ప్రయోగాలే గ్రంథరూపంలో ధరిస్తాయని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని . .విద్యార్థులు తరగతుల్లో పాఠాలు వినడం ఎంత ముఖ్యమో పాఠ్యజ్ఞానాన్ని విస్తరించుకోవడం కోసం విధిగా గ్రంథాలయాన్ని రోజూ సందర్శించడం అంతే ముఖ్యం. కెరీర్ ప్లాన్ రూపొందించుకొని దినపత్రికలు, మాగజైన్లు ,పరిశోధనా గ్రంథాలు, జనరల్ నాలెడ్జ్ బుక్స్, వ్యక్తిత్వ వికాస రచనలు, పోటీపరీక్షల పుస్తకాలు చదవినట్లైతే అద్భుతమైన విజయాలు సాధించవచ్చునని, పఠనం మంచి అలవాటని, ఖాళీ సమయాన్ని పఠనానికే కేటాయించుకోవాలని ప్రధానాచార్యులు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న శాఖా గ్రంథాలయాధికారి వి.రవి కుమార్ మాట్లాడుతూ మూసీరోడ్డులోగల నూతన భవనంలో అన్ని హంగులతో నడుస్తున్న శాఖాగ్రంథాలయ సేవలను వినియోగించు కోవాలని డిగ్రీ కళాశాల విద్యార్థులను కోరారు. కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి లైబ్రేరియన్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి అనుసంధాన కర్తగా వ్యవహరించారు అనంతరం నల్గొండకు చెందిన విశ్రాంత కామర్స్ అధ్యాపకులు చందా దయాకర్ డిగ్రీ కళాశాల లైబ్రరీకి 100 పుస్తకాలను డొనేట్ చేశారు సవానంతరం పుస్తక ప్రదర్శన నిర్వహించి మంచి పుస్తకం అనే శీర్షికపై వ్యాసాలు రాసిన విద్యార్థులకు ప్రధాన ఆచార్యులు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో విద్యా వారోత్సవాల కన్వీనర్ వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,డా. శ్రీనివాసాచారి, శ్రీనివాస్, హరిత,డా.శంకర్, శివశంకర్, ఉపేందర్ ,శివశంకర్, రవీందర్, నర్సింహాచారి, సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్,కార్తీక్, వంటెపాక నగేశ్, పలువురు తల్లిదండ్రులు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన సర్పంచ్

### గ్రామస్తుల సహకారంతో గ్రామీణ విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఏర్పాటు

**శాలిగౌరారం, ప్రభాతవార్త ,మే 15** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని ఇటుకుల పహాడ్ సర్పంచ్ ఇంద్రకంటి సుమలతశ్రీనివాస్.ఆంగ్ల మాధ్యమంలో గ్రామీణ విద్యార్థులు వెనుకబడడం చూసి తానే స్వయం గా రంగం లోకి దిగారు. పాఠశాలలో బోధన తెలుగులో ఉండటం వలన విద్యార్థిని, విద్యార్థులు ఆంగ్లభాషలో మాట్లాడటం లో రాయటంలో, చదవడంలో వెనుకబడడం గమనించిన సర్పంచ్ ఇంద్ర కంటి సుమలత శ్రీనివాస్ విద్యార్థుల కు ఇంగ్లీష్ ను ఏ విధంగానైనా నేర్పించాలనే ఉద్దేశంతో స్థానిక పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో తన పాలకమండలి తో చర్చించి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.ఇద్దరు ప్రైవేట్ టీచర్లకు జీతాలు ఇచ్చి నియమించి వేసవి సెలవులు ప్రారంభం నుంచే స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీచర్లకు వేతనం ఇచ్చేందుకు మొదటగా సర్పంచ్ 5 వేల రూపాయలు



విరాళం ప్రకటించగా, మిగతా 60 వేల రూపాయల ను ఇచ్చేందుకు గ్రామస్తులు, ఉద్యోగు లు,ముందుకు వచ్చారు.ఏప్రిల్ నెలలో ప్రారంభమైన స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు వేసవి సెలవుల నుండి నిర్విరామంగా కొనసాగుతున్నవి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం,ఆంగ్లభాషలో పట్టు సాధించి ఉన్నత చదువులు చదివే విదంగా జిల్లాలోని ఏ ప్రభుత్వ పాఠశాలలో లేని విదంగా స్థానిక పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకమని అన్నారు. దీనికి సహకరించిన గ్రామపంచాయతీ పాలక మండలి,గ్రామ ఉద్యోగస్తులు వ్యాపారస్తులు, గ్రామ పెద్దల కు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఏఐ పై విశిష్ట ఉపన్యాసం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 15**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యా వారోత్సవాలు -2026లో భాగంగా, ఐదవ రోజు కార్యక్రమంగా శుక్రవారం ఆర్ట్స్ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎవ్రీవన్" అనే అంశంపై విశిష్ట ఉపన్యాసం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. అంజి రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఇన్ఫోసిస్, హైదరాబాద్‌కు చెందిన ఏఐ నిపుణులు డాక్టర్ కల్యాణ్ సర్వేపల్లి ముఖ్య వక్తగా పాల్గొని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ మరియు విద్య రంగంలో ఏఐ వినియోగంపై అందరికీ అర్థమయ్యే సరళమైన శైలిలో విశదీకరించారు. యు సి ఈ టి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రేఖ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఇంజినీరింగ్ విద్యలో ఏఐ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ఆమె పేర్కొన్నారు. అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై. ప్రశాంతి సమన్వయంతో కార్యక్రమం శ్రద్ధగా, వ్యవస్థబద్ధంగా నిర్వహించబడింది. అకాడమిక్ ఆడిట్ సెల్ సహకారంతో యు సి ఈ టి , ఎం జి యు ఈ విశిష్ట ఉపన్యాస కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యు సి ఈ టి అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా . కే . హరీష్ కుమార్, డా . బి . జయంతి, డా . డి . సంధ్యారాణి, డా . సి హెచ్ . సుధారాణి ఎం జి యు కాన్స్టిట్యుయెంట్ కళాశాలల అధ్యాపకులు, నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్లు, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆగ్రహ జ్వాలలు

**కేతేపల్లి ప్రభాతవార్త మే 15**



కేతపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మున్నా అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు రఘుమా రెడ్డి మాట్లాడుతూ "గత 10 సంవత్సరాల్లో వరుసగా(89సార్లు )జరుగుతున్న పేపర్ లీక్‌లు కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల ఆశలు, యువత భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నాశనం చేస్తోందని... దేశంలో చదువుకునే విద్యార్థులకు భద్రత ఇవ్వలేని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని" అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విగితి నే స్వయంగా పేపర్ లీక్ జరిగినట్లు అంగీకరించి పరీక్షను రద్దు చేయడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చ పేపర్ లీక్ మాఫియాకు అండగా నిలుస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు జటంగి పని, పోతేపాక గౌతమ్, మర్రి శీను, తూముల సుధీర్, నకిరేకంటి ప్రత్యూష్, శ్యామ్, సందీప్, ప్రణయ్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్.టి.ఐ చట్టంపై అవగాహన సదస్సు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 15**



ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న పనులు ప్రభుత్వ పథకాలు వంటి అనేక అంశాలపై సమాచారం పొందడం ప్రజల హక్కు దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకునేలా ప్రజలకు వివరించే బాధ్యత సమాచార హక్కు వికాస సమితి సభ్యులపై ఎంతైనా ఉందని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఆర్టిఐ మానిటరింగ్ సభ్యుడు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో.ఉదయం ఆర్ టి ఐ యాక్ట్ 2005 పై. పౌర సమాచార అధికారులకు, సహాయ పౌర సమాచార అధికారులకు, ఆర్టిఐ సెక్షన్ ను నిర్వహించే ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్యార్థులకు అవ సరమైన సమాచారాన్ని అందించడం ఆర్టిఐ వారికి ఇచ్చిన హక్కు అని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్ల సేకరణపై అధికారులతో సమీక్షా సమావేశం

### చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.....
### రైతు వ్యతిరేక ప్రతిపక్షం మాటలు నమ్మవద్దు....!
### ఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ,మే 15, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు సేకరణపై అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ ప్రొవైడర్లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై స్వయంగా అధికారులను అడిగి తెలుసు కున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా లారీల సంఖ్యను పెంచి, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడక్కడ లారీల కొరత, హమాలీల సమస్య ఉన్నదని దృష్టికి వచ్చిన నేపధ్యంలో ఇతర అవసరాల కోసం ఉపయోగించే లారీలు,డీసీఎంలను కొద్ది రోజులు ధాన్యం తరలింపుకు వాడాలని కోరారు.ధాన్యంలో తాలు చెత్త ఉందని మిల్లర్లు కటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా రైతుల పక్షపాతి ప్రభుత్వం పై ప్రధాన ప్రతిపక్షం విమర్శలు చేయడం సిగ్గుచేటు. గత పాలకుల హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడానికి తీసుకునే నిర్ణయమే ఏప్రిల్ నెల చివరిదాకా పట్టేది ఖమ్మంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసి నడిరోడ్డు పై నడిపించి జైల్లో పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వరి వేసిన రైతులను ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా లేని విధంగా దేశ చరిత్రలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించాం అందువల్లే అక్కడక్కడ అరకొర ఇబ్బందులు తలెత్తు తున్నాయని ఇప్పటి నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను సూచించారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు, రైతు వ్యతిరేక ప్రతిపక్షం మాటలు నమ్మవద్దు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతుంది చివరి గింజ వరకు మద్దతు ధరత్వ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలు పాటించని నిర్వాహకులకు
### ఆహార భద్రత అధికారుల హెచ్చరిక



**నల్గొండ టౌన్ మే 15, ప్రభాత వార్త:** నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశా లను పరిశీలించారు.తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం-2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వ హిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించక పోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థా లతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులుచెప్పారు.అలాగే"బాహ్య వినియోగం కోసం మాత్రమే" అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించక పోవడం గుర్తించారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం-2006 ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు.ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్‌ఫారమ్‌లు లేకపోవడం వల్ల కలుషితమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచిం చారు. యూనిట్ నిర్వాహకులకు పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం, నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందడం, అవసరమైన రికార్డులు నిర్వహించడం పై ఆహార భద్రత అధికారి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇదే సందర్భంగా ప్రకాశం బజార్‌లోని సఫా చికెన్ సెంటర్ నుండి ఏచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు ఎలాంటి పత్రాలు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 200 కిలోల చికెన్‌ను అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు. అనంతరం అది ఫంక్షన్ హాల్‌కు తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో నిర్వాహకులకు అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకముందు ఫుడ్ లైసెన్స్ మరియు సంబంధిత పత్రాలతోనే మాంసం రవాణా చేయాలని సూచించారు.

# జంతు హింసకు పాల్పడితే కఠిన చర్యలు

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ .

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .మే 15 శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జంతు హింస నివారణ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో " మాట్లాడుతూ జంతువులను హింసించరాదని, ప్రేమా, దయ,మానవత్వంతో చూసుకోవాలి . జంతు హింసకు పాల్పడిన వారిపై జంతు సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జంతువుల రవాణా విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ,ఒకే వాహనంలో అధిక సంఖ్యలో జంతువులను మరణించరాదని, ప్రతి వాహనంలో పరిమిత సంఖ్యలో మాత్రమే తరలించాలని , పశు వైద్యాధికారి సర్టిఫికేట్ లేకుండా జంతువులను తరలించడం నేరమని స్పష్టం చేశారు. రవాణా వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండి జంతువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని సూచించారు. ఇతర మార్గాల ద్వారా జంతువులను అక్రమంగా తరలించే వారిని గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో జంతువులకు ఆశ్రయం కల్పించే విధంగా షెల్టర్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై తిరిగే పశువులను గోశాలలకు తరలించాలని సూచించారు. వీధి కుక్కల నియంత్రణ కోసం త్వరలో కుక్కల దత్తత కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఏబీసీ సెంటర్లు లేని ప్రాంతాల్లో త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పశు సమర్థ అధికారి డాక్టర్ రమేష్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.







# ఎన్ జి కళాశాలలో గ్రంథాలయ జ్ఞానోత్సవాలు

నల్గొండ టౌన్ మే 15, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో "గ్రంథాలయ జ్ఞానోత్సవాలు" అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, గ్రంథాలయాల ప్రాముఖ్యతను చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ, "సమాజ ప్రగతికి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌లుగా ఉపయోగపడ తాయన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి జ్ఞానోత్సవాలు నిర్వహించడం అభినందనీయం" అని కొనియాడారు. విద్యార్థుల కోసం అరుదైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్స్, సాహిత్యం, సైన్స్ విభాగాలకు చెందిన వందలాది పుస్తకాలతో ప్రత్యేక పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం మారుతున్న కాలానికి అనుగుణంగా ఈగ్రంథాలయాలు, ఆన్‌లైన్ జర్నల్స్, ఇంటర్నెట్ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ జ్ఞానోత్సవాలాలో భాగంగా తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ప్రభుత్వపాలనా శాస్త్ర విభాగ అధ్యక్షులు ఎన్. కోటయ్య, గణితశాస్త్ర అధ్యాపకులు డి. మధుకర్ తదితరులు గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను బహుకరించారు. వారిని ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమమలో కళాశాల విద్యా వారోత్సవాల సమన్వయకర్త డా. పి. రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, గ్రంథాలయ సిబ్బంది భరణి, శ్రీరాములు, రేణుక ఇతర అధ్యాపకులు కందుకూరి దుర్గాప్రసాద్, వెంకట్ రెడ్డి, భాగ్యలక్ష్మి, మల్లేశం, లెఫ్టినెంట్ సుధాకర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగొండలో టాటా ఏఐజీ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వీక్

### హెల్మెట్ వాడకంపై భారీ అవగాహన ర్యాలీ



**నల్గొండ టౌన్ మే 15, ప్రభాత వార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వీక్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం కేవలం స్మార్ట్ మాత్రమే కాదు, ప్రాణాలను కాపాడే ఒక ముఖ్యమైన బాధ్యత అనే నినాదంతో శివాజీ నగర్ నుండి క్లాక్ టవర్ వరకు భారీ రోడ్ ర్యాలీ చేపట్టారు. ప్రధాన రహదారిలోని టాటా ఏఐజీ ఆఫీస్ వేదికగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ట్రాఫిక్ సీపీ లక్ష్మయ్య రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటించడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి యాదగిరి, మోటార్ నల్ల శేఖర్, మేడి విద్యాసాగర్, బండా అనంత్ రెడ్డి, రాసాల రామస్వామి, పగిల్ల శంకర్, వంశీ, ప్రొడ్యూసర్లు అయితగోని సత్యనారాయణ, దాసరి అనిల్, అమ్మ ఫౌండేషన్ రేఖ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పేరుతో రైతులను మోడీ ప్రభుత్వం మోసం చేస్తుంది

**రామన్నపేట, మే15 ప్రభాతవార్త**

ఎం.ఎస్పి పేరుతో భారత రైతాంగాన్ని మోడీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 ఖరీఫ్ సీజన్ సంబంధించి కనీస మద్దతు ధరల్లో నామమాత్రపు పెంపును ప్రకటించడం ద్వారా బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి రైతంగాన్ని మోసం చేసిందని స్పష్టం చేశారు. విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు, డీజిల్, పెట్రోల్,విద్యుత్,నీరు,లేబర్, ఆధునిక యంత్రాలు వంటి పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ముఖ్యంగా పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం దృష్ట్యా ప్రకటించిన ఈ పెంపు ఏమాత్రం సమంజసం కాదన్నారు. రైతులపై ఉన్న కపట ప్రేమ మరోసారి బట్టబయలు అయిందని, సమగ్ర సాగు వ్యవసాయం ది2 50 కంటే కనీసం 50 శాతం అధికంగా ఎం.ఎస్పి అందించేలా స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని పదేపదే హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పుడు ప్రకటించిన కొత్త ఎంఎస్పి చాలా తక్కువగా ఉందని తెలిపా రు. వరి ధాన్యం ప్రస్తుతం ఖరీఫ్ కు పెంచింది.ఎ గ్రేడ్




2461/,బి గ్రేడ్ 2441/ రూ.ఉందని, కానీ 3250/ కనీస మద్దతు ధర అందించడంతోపాటు ప్రస్తుతం ఉన్నదానికి 800 రూపాయలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెట్టిన పెట్టుబడిలో 50 కనీస మద్దతు ధర ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన వాటిని మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. కార్పొరేట్ల వ్యవసాయ వ్యాపార సంస్థలకు అనుగుణంగా ఉన్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా మరో మహా రైతు పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు కందుల హనుమంతు, గాదె నరేందర్,వేముల సైదులు, మేడి ముకుంద తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ

**రామన్నపేట, మే 15 ప్రభాతవార్త**

లైన్స్ క్లబ్ రామన్నపేట వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆవరణలో పలువురు వికలాంగులకు ట్రై సైకిల్ లు, పేద విద్యార్థులకు సైకిళ్లు, పేద చిరు వ్యాపారులకు కొడుకులను పంపిణీ చేశారు. పట్టణ కేంద్రంలో ఉన్న వికలాంగునికి, కక్కిరేణి,ఇంద్రపాలనగరం పాఠశాలలో చదువుతున్న వికలాంగ విద్యార్థులకు నాలుగు ట్రై సైకిల్ లను,, పేద చిరు వ్యాపారులకు 10 గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి పనకంటి భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు, నిరుపేదల ఉపాధి భరోసా కల్పించడానికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోయగాలయ్య, కోశాధికారి ఎండి ఉస్మాన్, చార్టర్ ప్రెసిడెంట్ యాపాల కృష్ణారెడ్డి, గుత్త నర్సిరెడ్డి,, నూల సిద్ధప్ప, బొడ్డు శంకరయ్య, గోవర్ధన చారి, బొట్టు సురేందర్రావు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు , శిక్షణా కేంద్రాల్లో 2026-27, 2027-28 విద్యాసంవత్సరాలకు తొలి విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జిల్లాలోని విద్యార్థులు, విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భువనగిరి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, శిక్షణా కేంద్రం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జి.ఎస్. రమణంద్ తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి జూన్ 8వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి, పదో తరగతి ఉత్తీర్ణులైన అర్హులైన అభ్యర్థులు రాష్ట్ర పారిశ్రామిక శిక్షణా శాఖ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని వెల్లడించారు. విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా వివిధ వృత్తి కోర్సులను ఎంపిక చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# దివ్యాంగుల హక్కుల అమలుకు చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారికి ఉదయ్ కమిటీ వినతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లాలో దివ్యాంగుల హక్కులు, ఉద్యోగ రిజర్వేషన్లు, సంక్షేమ చర్యలను సమర్థంగా అమలు చేయాలని కోరుతూ ఉదయ్ కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావులను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు చట్టబద్ధంగా కల్పించిన 4 శాతం రిజర్వేషన్ను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ సంస్థల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను దివ్యాంగుల స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల ప్రధాన ద్వారాల వద్ద ర్యాంపులు, లిఫ్టులు ఏర్పాటు చేసి దివ్యాంగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కోరారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం ప్రత్యేక ప్రజావాణి (గ్రీవెన్స్ డే) నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు కుమార్ మల్లు, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అంజిగౌడ్, హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షుడు జి.స్వామి, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్లు ఏ.గోపాల్, ఆర్.వెంకటేష్, కోశాధికారి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మహేష్, రాజేష్, వెంకటేష్, మల్లారెడ్డి, సిద్ధార్థ్ నాయక్, సీహెచ్ శివ, సాయి కుమార్, బాలరాజు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

**టేస్కాబ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



:ఇటీవల ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన ఎం. క్రాంతి, పత్తి రఘు, పత్తి శేఖర్లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడిన ఆయన, అవసరమైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం బాధితుల కుటుంబ సభ్యులతో సమావేశమై ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని, చికిత్సకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల ప్రాణాలకు ముప్పు కలగకుండా యాజమాన్యాలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులను పరామర్శించిన సందర్భంగా స్థానిక నాయకులు, అభిమానులు కూడా ఆయన వెంట ఉన్నారు. బాధితులు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని పలువురు ఆకాంక్షించారు




# విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే వీరేశం

**రామన్నపేట, మే15 ప్రభాతవార్త**



పట్టణ కేంద్రానికి చెందిన రాపోలు ఉపేందర్ కుమార్తె రాపోలు అంజని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బ్మి గ్రూపులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంగా 971 మార్కులు సాధించినందుకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యార్థినిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. విద్యలో ఉన్నత స్థానానికి ఎదగాలని, ఎల్లవేళలా తన వంతు సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏటెల్లి శ్రీనివాస్, రాపోలు ఉపేందర్,బోదాసు రవి తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన, సాంస్కృతుల నిలయం గ్రంధాలయాలు



**బీబీనగర్, మే 15 ప్రభాతవార్త:**

గ్రంథాలయం అంటే కేవలం పుస్తకాల నిల్వగూడి కాదు, అది విద్యా, సాహిత్య, సంస్క ృతి, విజ్ఞానాలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విద్యా వారోత్సవాల భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మౌలిక జ్ఞాన సంపదను పెంపొందించి గ్రంథాలయాలను బలోపేతం చేయడం సంతోషకరమని అన్నారు. యువత విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, నిరుద్యోగులు, పాఠకులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో విద్య వ్యాప్తికి, చదువుకునే వాతావరణాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గ్రంథాలయానికి తన వంతు సహాయంగా పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రాజ్యలక్ష్మి, ఉప్పసర్పంచ్ గోలి నరసింహ్మా రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, గ్రామ పేదలు చేంగల శ్రీరామ్, రమణ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ శ్రీనివాస్,లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ ఆందోళన

**మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో ఆటోలకు తాడు కట్టి లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లీటర్ పెట్రోల్ పై రూ.3.39, డీజిల్ పై రూ.3.24 పైసలు పెంచడం ద్వారా వాహనదారులపై భారం పడి నిత్యవసర వస్తు సరుకుల ధరలు పెరుగుతాయన్నారు. మరో నెల రోజుల్లో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు సన్నద్ధం అవుతారని పెరిగిన ధరలతో రైతు పై పెట్టుబడి భారం పడుతుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శులు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్,



మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య,జమ్ముల కోటయ్య, పరమేష్, దోనేటి వెంకన్న,రాములు ఎస్కే రహీం,బంటు దేవి వరప్రసాద్, సిహెచ్ రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులందరూ ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలి

ఎంఈఓ ధర్మనాయక్

**మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తు న్నసమ్మర్ క్యాంప్, ఎస్ఎస్సి విద్యార్థుల,రెమడియల్ తరగతులను శుక్రవారం మిర్యాలగూడ మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ సందర్శించారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులు వివిధ రకాలైన క్యారం బోర్డ్స్, చెస్ ,రింగ్ బాల్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ అల్లికలు తదితర కార్యక్రమాలను విద్యార్థులకు నేర్పిస్తున్నారు.ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ అవకాశాలను విద్యార్థులందరూ



ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

**మిర్యాలగూడ, మే 15. ప్రభాతవార్త:**

పేదల సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్ ) అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో దామరచర్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివక్షత లేకుండా అర్హులకు అందిస్తామని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల నూతన దంపతుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, సైదా నాయక్, బంటు కిరణ్, సర్పంచులు బంటు రేణుక, బెజ్జం సాయి, అధికారులు, మండల నాయకులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం అందచేత

**మాడుగులపల్లి, మే 15 ప్రభాతవార్త**



మండలం లోని,గంధ్ర వాని గూడెం గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు సహకరించాలని శుక్రవారం మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి ని,అయన క్యాంపు కార్యాలయం లో కలసి వినతిపత్రం అందచేసిన గ్రామ సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, గ్రామంలో అన్ని హంగులతో నిర్మాణం పూర్తయిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్స వానికి,తాగునీటి మోటార్ కు, ప్రత్యేక ట్రాన్స్ పార్మర్,గ్రామం నుంచి, మద్రిగూడెం, తేట్టే కుంట దారికి నిధులు కేటాయిం చాలని,గ్రామానికి రేషన్ షాప్ ను కేటాయించాలని, మిగిలిపోయిన పనులకు నిధులు కేటాయించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారి వెంట గ్రామ ఉప సర్పంచ్ కొణతం కళావతి సత్యనారాయణ రెడ్డి,కర్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు

## చెరువుపై నిర్మిస్తున్న రోడ్డు పనులను నిలిపివేయాలి

**వేములపల్లి, మే 15 ప్రభాతవార్త**



వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామ శివారులో నుండి వెళుతున్నటువంటి రోడ్డు పనులను మత్స్య సహకార సంఘ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం అడ్డుకోవడం జరిగింది. వివరాల్లోకెళితే మిర్యాలగూడ పట్టణ ప్రాంతంలో వాహనాల రద్దీ నియంత్రించడానికి వీలుగా కోదాడ మరియు విజయవాడ ప్రాంతాలకు సులువుగా వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి రోడ్డు పనులను శెట్టిపాలెం శివారులో నుండి పనులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్,శెట్టిపాలెం గ్రామ సర్పంచ్ పెదపంగ సైదులు,బిజెపి మండల అధ్యక్షుడు పెదమా భరత్, యూత్ కాంగ్రెస్ నాయకుడు పెదమాం చంటి, గోపాల్ రావు, పందిరి రాము మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

మిర్యాలగూడ



వార్త

## గృహ గణన ప్రక్రియ కు ప్రజలందరూ సహకరించాలి



**మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త**

జనగణన 2027 గృహ గణన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న గృహ గణన ను శుక్రవారం పలు వార్డుల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వార్డ్ నెం:7,8,10లలో నేరుగా ఆయన పర్యటించి ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. గృహ గణనకు ప్రజలందరూ సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారి శంకర్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను త్వరిత గతి న పూర్తి చేయాలి

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్

**మిర్యాలగూడ, మే 15. ప్రభాతవార్త:.**



రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ప్రస్తుత రబీ సీజన్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ లోని దామరచర్ల, అడవిదేవుల పల్లి మండలాల్లోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామర చర్ల మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, అడవిదేవులపల్లి మండలంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. రాబోయే వానకాలం సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి సకాలంలో దిగుమతి అయ్యేలా చూడడంతో పాటు జారీ చేసిన ట్రక్ షీట్ల ప్రకారం నిర్వాహకులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, దామర చర్ల వ్యవసాయ అధికారులు ఎం.ఋషేం ద్ర మణి, బాలకృష్ణ, సీఈవో పోలు వెంకటరెడ్డి, ఏఈవోలు పార్వతీ, అజ్మీరా సైదులు నాయక్, ప్రియాంక, నరేష్, ఏపీఎం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు

**బీబీనగర్, మే 15 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న ఆలయాల వద్ద కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణం కోసం శుక్రవారం సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ టాయిలెట్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కిషోర్ రెడ్డి, ఉప సర్పంచ్ చెవుల భవాని కర్ణాకర్ రెడ్డి, కందాడి రవణమ్మ, మునిగళ్ళ నాగమణి, చెవుల సత్తిరెడ్డి, బాధిని ఆంజనేయులు, ఎలిమినేటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# పెట్రో ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

### సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల మే 15 ప్రభాతవార్త** పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలను పెంచి పేద మధ్యతరగతి ప్రజలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు శుక్రవారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ ఇటీవల జరిగినఐదు రాష్ట్రాల ఉప ఎన్నికల ప్రచారంలో పెట్రోలియం ఉత్పత్తులు ధరలు పెంచబోమని పదే పదే ప్రకటించిన మోడీ షా ద్వయం ఎన్నికలయ్యాక వారి విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారని ఇటీవలనే కమర్షియల్ సిలండర్ ధర ఒక్కింటికి వెయ్యి రూపాయలు పెంచారని, నేడు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని రానున్న కొద్ది రోజులలో డొమెస్టిక్ సిలిండర్ ధర కూడా పెంచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని గల్ఫ్ దేశాలలో జరుగుతున్న యుద్ధాన్ని అడ్డం పెట్టుకొని దరలు పెంచుతున్నారని ఆరోపించారు, 2008వ సంవత్సరంలో ప్రపంచంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఏర్పడి అల్లాడిపోతున్న సందర్భంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశ యొక్క గ్రోత్ రేటు 7.9 గా ఉంచారని కానీ నేటి ప్రభుత్వ నేతలు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ సొమ్ము ధారాధత్తం చేయడం ద్వారా నిరుపేదలు తీవ్ర



అవస్థ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల పై పెను భారం పడుతుందని విచారణ వ్యక్తం చేశారు ఆయన వెంట నేరేడుచర్ల పాలక వీడుమండాలాల సిపిఐ కార్యదర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి, మూళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ప్రజాసంఘాల నాయకులు బండి శ్రీనివాస్ పొనుగోటి శ్రీనివాసులు ఉన్నారు

## ఘనంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

**మేళ్ళచెరువు మే 15 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో శుక్రవారం మాసశివరాత్రి సంధర్భముగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ ఘనంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహావచనం, యజ్ఞోపవీతధారణ, కంకణ ధారణ, స్వామి వారిని, అమ్మవారిని వివిధరకాల పూలతో ఆలంకరణ, పట్టువస్త్రాల సమర్పణ, జిలకరబెల్లం, మాంగల్యపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, గుడిసేవలు, అన్న ప్రసాదవితరణ, దైవనామస్మరణ, భజనా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశశర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**మేళ్ళచెరువు మే 15 ప్రభాతవార్త:**




మండలములో శుక్రవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో గ్రంధాలయ దినోత్సవ కార్యక్రమాలలో మండల విద్యాధికారి షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ విద్యార్థులంతా గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాలలో గల గ్రంధాలయాలలో గ్రామాలలో గల గ్రంధాలయాలలో గల రాష్ట్ర, దేశ, ప్రపంచ ముఖ్య దినోత్సవాలు, ముఖ్య కార్యక్రమాల వివరించే వివిధ చరిత్ర పుస్తకాలను శ్రద్ధగా చదివి, విధ్య, విజ్ఞానము, జనరల్ నాలెడ్జ్ వెంచుకోవాలని కోరారు. పురవీధులలో విద్యావారోత్సవాల ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన దేవాలయాలు

**హుజూర్ నగర్ టౌన్, మే 15, ప్రభాతవార్త :**



గ్రంథాలయాలు పౌరులకు జ్ఞానాన్ని అందించి మేధావులు గా తయారు చేసే విజ్ఞాన దేవాలయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ ఎస్ రామారావు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపా లన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్య దినోత్సవ వారోత్స వాలలో గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యా ర్థికి పుస్తక పఠనం హాబీగా మారా లని కోరారు. మేధావుల, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదివి ఉన్నత స్థానానికి ఏదిగేలాగా కృషి చేయాలి అన్నారు. కళాశాల గ్రంథా లయానికి పుస్తకాలను బహుకరిం చిన ఐక్యూ ఏసి కో ఆర్డి నేటర్ ప్రియాంక, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. సునంద, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకు లు బి శ్రీనివాస్ డాక్టర్ నగేష్ ఎస్ బాల రాజు, నాగార్జున లక్ష్మీనారాయణ, మాలతి, స్రవంతి, రాధమ్మ జాక్టో సైదా నాయక్ విద్యార్థులు పాల్గొ న్నారు.

## అంగరంగ వైభవంగా గుండ్లపహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలు

**పాలకీడు, మే,15, ప్రభాతవార్త**

గుండ్లపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు విఉత్సవాలలో భాగంగా హజరత్ సయ్యాదినా షేక్ ముస్తఫా ఖాద్రి గంధం మహోత్సవంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపి, భూక్యా గోపాల్ నాయక్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతీలాల్ నాయక్, పాల్గొని దర్గాలో చాధర్ కప్పి గంధం ఎక్కించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దర్గా ముజావార్ సయ్యద్ హుస్మాన్ భాష వారికి దట్టి కప్పి బాబా గారి తీర్థ ప్రసాదాలు వారికి ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో రాఘవ పూరం సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ సైదులు, గుండ్లపహాడ్ ఉప సర్పంచ్ ఎండి వాజిద్, వార్డు సభ్యులు మట్టయ్య, వెంకటేశ్వర్లు నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.






## పుస్తక పఠనంతోనే విజ్ఞాన సముపార్జన పెంపొందుతుంది

**నేరేడుచర్ల మే 15 ప్రభాతవార్త**




పుస్తక పఠనంతోనే విజ్ఞాన సమ పార్జన పెంపొందుతుందని మండల విద్యాధికారి బాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు బదులు అన్నారు , శుక్రవారంప్రజాపాలన ప్రగతి ప్రణాళిక,విద్యా వారోత్సవాలలో భాగంగా స్థానిక పిఎంశ్రీ జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలలో నిర్వహించిన గ్రంథాలయ పుస్తకప్రదర్శన లో పాల్గొని మాట్లాడుతూ పాఠశాల గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని విద్యార్థులు సద్వి నియోగపరుచుకోవాలని కోరారు , వ్యక్తి మానసికవికాసానికి పుస్తకపఠనం ఎంతో తోడ్పడుతుందని, నాడు జాతీయనాయకులు పుస్తక పఠనం పుస్తకరచనలతో ప్రజలకు మార్గనిర్దేశకులుగానిలిచారని కొనియాడారుఈ కార్యక్రమంలో పర్వతనాగేశ్వరరావుఉపాధ్యాయులు ఎం జానకి రాములు సరస్వతి ఆర్పీలు పాల్గొన్నారు

## 80 లక్షలతో 8 గ్రామాలలో మహిళా సంఘాల భవనాల నిర్మాణం

**నేరేడుచర్ల మే 15 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలో జి రామ్ జి నిధుల నుండి 80 లక్షలతో 8 గ్రామపంచాయతీలలో మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి, మండలంలోని దాచారం, ముకుందాపురం, పెంచికల్ దిన్న, కందులవారిగూడెం, దిర్శించర్ల, వైకుంఠాపురం, సోమవరం, చింతకుంట్ల గ్రామాలలో ఒక్కొక్క భవనానికి 10 లక్షల రూపాయలతో నిర్మాణ పనులను చేపట్టారు, ఇప్పటికే చిల్లేపల్లి, బోడలు దిన్న, పతేపురం, మేడారం, కల్లూరు గ్రామాలలో గ్రామపంచాయతీ భవనంలో మహిళా సంఘాల కార్యాలయాలు నిర్వహిస్తున్నారు దీంతో మండలంలోని 19 గ్రామ పంచాయతీ లకు గాను 13 గ్రామపంచాయతీలలో సమ భావన సంఘాలకు భవన సదుపాయం ఏర్పాటు అవుతుంది, మండలంలో అర్హత కలిగిన అన్ని గ్రామ పంచాయతీలకు సమభావన సంఘం భవనాలు ఏర్పాటైనట్లు ఏపీఎం శ్రీనివాస్ వెల్లడించారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. మే 15 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి ,మే 15 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలోని శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 30వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, శ్రీ సర్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణమూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చు కున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్య క్రమంలో ఆలయ నిర్వాహకులు తొలిచుక్క మాధవి శ్యామ్ కుమార్, వేద బ్రాహ్మణులు అప్పల గోపాల శర్మ, అప్పల భవానంద శర్మ గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, తోట మల్లేశం, శ్రీనివాస్, తుటి లచ్చయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆలేరు ,మే 15 ప్రభాతవార్త :



మరి దశ ఉద్యమకారుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల పసుపునూరి వీరేశం అన్నారు శుక్రవారం చలో హైదరాబాద్ పిలుపులో పాల్గొనకుండా స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం చేయలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులు పదవులు అనుభవించి వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నప్పటికీ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోపు తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఆ హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఎన్నికల హామీల ప్రకారం తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, బడుగు జహంగీర్ తదితరులు ఉన్నారు.

## పెంచిన పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి : నీలం పద్మ

ఆలేరు, మే 15 (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీలం పద్మ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్య క్రమంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పెట్రోల్‌పై రూ.3, డీజిల్‌పై రూ.3, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌పై రూ.2 ధరలను మళ్లీ పెంచిందని ఆరోపించారు. ఈ ధరల పెంపు సామాన్య ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ధరలు పెంచబోమని చెప్పి ఇప్పుడు మాట తప్పారని ప్రధాని నరేంద్ర మోడీ పై విమర్శలు చేశారు. పెరిగిన ఇంధన ధరల కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తామని నీలం పద్మ హెచ్చరించారు.

## శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్గా గుంటి మహేష్ యాదవ్

తుర్కపల్లి, మే 15 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ వేంకటగిరి స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్గా గుంటి మహేష్ యాదవ్ ను నియమించారు. కమిటీ సభ్యులు వేముల లక్ష్మీ దశరథ ,కల్లూరి వాసుదేవరెడ్డి , కొడపాక మహేష్ ,పల్లెపాటి కరుణాకర్ లను నియమించారు .ఈ సందర్భంగా ఎండోమెంట్ ఆఫీసర్ నిఖిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో పూజారి రమా కాంత్ శర్మ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీను, వార్డు సభ్యులు అక్షిత మహేష్, నారా నాగరాజు, రావుల మహేశ్వరి మల్లేష్, పల్లెపాటి అనిల్, కల్లూరి శ్రీనాథ్, గుంటి లావణ్య నాగరాజు, గ్రామస్తులు కల్లూరి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండు బసవయ్య యాదవ్, గుంటి ఐలయ్య, రాములు, నారా నరసింహ, కర్రే రాజు, కందుకూరి నరేష్, వేముల లక్ష్మీనరసయ్య, లక్ష్మయ్య, కొటపాక పాపయ్య, బిక్షపతి ,చిలువేరు రవి, కల్లూరి వెంకటరెడ్డి, బిక్షపతి, వెంకటస్వామి, చంద్రమోళి ,సుధాకర్, దేవేందర్, శ్రీను, దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ కరుణాకర్, ఉపసర్పంచ్ కిషన్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య, గుంటి మల్లేష్, వెంకటేష్, కరుణాకర్, యువకులు పాల్గొన్నారు




## రాజపేటలో మాస శివరాత్రి వేడుకలు

### శివయ్యకు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు....



**రాజాపేట మే 15 ప్రభాతవార్త** రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. శివలింగానికి పంచామృత ఫలారస అభిషేకాలు మంత్రోచ్ఛారణల మధ్య జరిగింది. అనంతరం శ్రీ స్వామివారికి ప్రత్యేక అలంకరణ పుష్పాలంకరణ మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. మాస శివరాత్రి విశేషతను చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

## బేగంపేట లో జింక మృతి

### ఫెన్సింగ్ కు బలంగా ఢీకొనడంతో సంఘటన.....

**రాజాపేట, మే 15 ప్రభాతవార్త**



రాజాపేట మండలం బేగంపేట గ్రామ సమీపంలో జిట్ట శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ బావి వద్ద మృతి చెందిన జింక శుక్రవారం గ్రామస్తులకు రైతులకు కనిపించింది. జింక చనిపోయి ఉండడంతో పలు అను మానాలు తలెత్తు తున్నాయి. . సమీప ఫెన్సింగ్ తీగకు బలంగా ఢీకొని తలకు తీవ్రంగా గాయమై మృతి చెందిందా లేక ఎవరైనా చంపేశారా అనే విషయమే గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చల్లూరు నుండి బేగంపేట వెళ్లే రోడ్డులో ఈ వ్యవసాయ భూమి మెయిన్ రోడ్డు కి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగా అంతకు ముందు రెండు జింకలు పరిగెడుతుండడం చూసినట్లు కొందరు రైతులు చెబుతున్నారు.

# ఆలయంలో స్వామి అమ్మవార్లకు ఘనంగా విశేష సేవలు

యాదగిరిగుట్ట మే 15 (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో శుక్రవారం పురస్క రించుకొని స్వామి అమ్మవార్ల కు విశేష పూజలను, సేవలను, హోమాలతో పాటు అమ్మవారికి ఊంజల్ సేవను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్బం గా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్ప మాలికల తో శోభాయమా నంగా అలంకరించి స్వామి అమ్మ వార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్త రాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. అలాగే ఉదయం గర్భాలయంలో గరుడ నరసింహ సుదర్శనం లక్ష్మీ తదితర





మూలమంత్రాలతో హవనం నిర్వ హించారు.సాయంత్రం వేళ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరిం చి మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింపజేసి నిర్వహిం చారు. స్వామి అమ్మవాళ్లను తదిష్టించిన సేవలతో ఆలయ తిరుమాడ వీధులలో మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకట చార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవా చార్యు లు, అధికారులు ఏఈఓ శంకర్ నాయక్, సూపర్ండెంట్ సురేందర్ రెడ్డి, సీతారామాచార్యులు, అర్జున్ చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

రాజాపేట మే 15 ప్రభాతవార్త



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన బైకని రాజయ్య కుటుంబాన్ని శుక్రవారం గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ ఆధ్వర్యంలో పరా మర్శించారు...ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహ కారంతో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ ఉప సర్పంచ్ బొంత సుధాకర్ , బైకని కనకయ్య, సొల్లేటి స్వామి, మీసా బాల మల్లయ్య, చేట్కూరి గౌరయ్య,, మునిగడప కనకయ్య, పెంట శ్రీహరి, మంతపురి పరశురాములు, బొంత రాజు బైకని మల్లయ్య, బైకని శ్రీరాములు కుటుంబ సభ్యులున్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు తగ్గించాలి

**తుంగతుర్తి. మే 15. ప్రభాతవార్త**

భారత ప్రధాని మోడీ ప్రజలకు పొదుపు మంత్రం వల్లిస్తూనే మరో పక్క ప్రజల పై భారం మోపే విధంగా పెట్రోల్. డీజిల్ పై లీటరు 3రూ పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ధరలు పెంచాయని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ లేకుండా పెట్రోలియం కంపెనీ లు ఎన్నడైనా రెట్లు పెంచయా అని ప్రశ్నించారు. పెట్రోలు డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యావసరవస్తువుల ధరలు పెరిగి సామాన్యుడి పై భారం పడే అవకాశం ఉందని అన్నారు . అలాగే పెట్రోల్ డీజిల్ పై ఆధార పడి ఉత్పత్తి అయ్యే వస్తువులు ధరలతో పాటు. రవాణా రంగం పూర్తిగా ప్రజల పై భారం మోపే అవకాశం ఉందని అన్నారు. పరోక్షంగా. ప్రత్యక్షంగా. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే పరిస్థితి తెచ్చిందని ఎద్దేవ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల పై భారం పడకుండా ధరలు తగ్గించాలి. ఆ నష్ట నివారణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు



## పది రోజులుగా మార్కెట్ బందు

**ధాన్యం కొనుగోలు లేక రైతులు ఇబ్బందులు**

**పనులు లేక ఇబ్బందులు పడుతున్న హమాలీలు**

**తిరుమలగిరి మే 15 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మార్కెట్ యార్డ్ గత పది రోజులుగా బందు చేయడంతో రైతులు కొనుగోలు జరగక తిరుమలగిరి మండలంలోని గ్రామ ప్రజలు, ఇతర మండలాల నుండి వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. రైతులకు మార్కెట్ బంద్ ఉన్న విషయం తెలవకపోవడంతో రైతులు మార్కెట్కు ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తెచ్చి మరల తీసుకపోలేక చిల్లర కొట్టు కాడ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ రేపు నడుస్తది అంటే రేపే నడుస్తుందని నమ్మకంతో రైతులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి వచ్చి శుక్రవారం నుంచి మార్కెట్ యధావిధిగా నడుస్తుంది అని చెప్పారు, కానీ శుక్రవారం కమిషన్ దారులు, ఖరీదుదారులు సమావేశమై మార్కెట్ ను మరీ కొన్ని రోజులు బందు చేయాలనీ తీర్మానించినట్లు విశ్వసనీయ సమాచారం. తిరుమలగిరి మార్కెట్ ను బదినం చేయాలని చూస్తున్నారని కొందరు రైతులు చెబుతున్నారు తిరుమలగిరి మార్కెట్ యార్డులో గత ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉండాలని ఒక ఎకరం జాగను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు ఇవ్వడంతో మార్కెట్ ఇబ్బందిగా మారింది దానికి తోడు ఈ సంవత్సరము ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనామ్ ద్వారా మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు నాటినుండి నేటి వరకు ఈ ప్రాంతంలో ఈ సంవత్సరము మొక్కలు ఎక్కువగా పండడంతో ఈ ప్రాంతానికి మొక్కజొన్నల కేంద్రం ఏర్పాటు చేయడంతో ఎక్కువగా మొక్కజొన్నలు రావడంతో మార్కెట్లో జాగలేదు అన్న సాకుతో కమిషన్ దారులు మార్కెట్ లో వడ్ల కొనిగలు కేంద్రాన్ని పది రోజులుగా నిరవధికంగా బంద్ చేశారు ఇవన్నీటిని గమనించుట జిల్లా మార్కెటింగ్ అధికారి వచ్చి కమిషన్ దారులతో మీటింగ్ ఏర్పాటు చేసి మొక్కలను త్వరలోనే ఒక సైడ్ కు కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు దానితో కమిషన్ దారులు వచ్చిన అధికారికి ఒకే శుక్రవారం నుండి ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి గురువారం మార్కెట్ చైర్మన్ మరియు పాలకవర్గం కమిషన్ దారులతో శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని చర్చించడం జరిగింది. మార్కెట్కు ఒక్క జొన్నలు ఎక్కువగా వస్తున్నందున మేము ధాన్యాన్ని కొనుగోలు చేయలేమని మొక్కజొన్నల కేంద్రాన్ని ఇక్కడ నుండి వేరే చోటికి తరలించినట్లయితే మేము యధావిధిగా ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తామని కమిషన్ దారులు చెప్పారు ఇదే కాకుండా పలువిధాలుగా కమిషన్ దారులతో చర్చలు జరిపిన ఫలితం లేకపోగా గత పది రోజులుగా మార్కెట్ బందు ఉండడంతో ధాన్యం పండించిన రైతులు మరియు మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలు స్వీపర్లు, దడువాయిలు ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మార్కెట్లో కమిషన్ దారులు మార్కెట్ పై కక్షగట్టి కావాలనే మార్కెట్లో కొనుగోలు నిలిపివేశారని పలువురు రైతులు దడ్వాయిలు, హమాలీలు చెప్తున్నారు



**అధికారుల మాటలే లెక్కచేయని కమిషన్ దారులు**

తిరుమలగిరి మార్కెట్ యార్డు గత పది రోజులుగా బందు కావడంతో ధాన్యం కొనుగోలు కాక రైతులకు మరియు దడ్వాయిలు మరియు హమాలీలు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుందని పలు గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కమిషన్ దారులు కావాలనే మార్కెట్ లో ధాన్యం క్రయవిక్రయాలు జరగకుండా జాప్యం చేస్తున్నారని అధికారుల మాటలు కూడా లెక్కచేయకుండా మార్కెట్లో కొనుగోలు కేంద్రాలను కక్షగట్టినట్లే ఆపుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి కమిషన్ దారులు వారికి అవసరం ఉన్నప్పుడు ఒక తీరుగా తర్వాత మరొక తీరుగా ఉందని ఇలాగైతే రానున్న రోజుల్లో తిరుమలగిరి మార్కెట్లో క్రయవిక్రయాలు జరగకుండా ఉంటాయని తిరుమలగిరి మార్కెట్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పేరున్న మార్కెట్ గా ఉండగా ఈ తిరుమల మార్కెట్కు చుట్టుపక్కల నాలుగు నుండి ఆరు జిల్లాల రైతులు వచ్చి ధాన్యాన్ని అమ్ముకుంటారు ధాన్యంతో పాటు పెసర కందులు గతంలో పత్తి మొక్కజొన్నలు జొన్నలు రాగులు, వేరుశెనగ కాయ తదితర ధాన్యంతో పాటు ఇన్ని రకాలుగా వ్యాపారం నడ్సులపటికి పది రోజులుగా మార్కెట్ బంధు ఉండడంతో రైతులు ఇబ్బంది పడడంతో పాటు మార్కెట్లో పనిచేసే హమాలీలతో పాటు స్వీపర్లు మరియు దడ్వాయిలు ఇబ్బంది పడుతున్నారని కనికరం లేకుండా కావాలనే కమిషన్ దారులు మార్కెట్లో బందు చేశారని పలువురు అంటున్నారు జిల్లా అధికారులు మాత్రమే లెక్కచేయకుండా మార్కెట్లో కొనుగోలు చేయకుండా ఉండడంతో దీని ఆంతర్యం ఏమిటని ప్రజలలో చర్చగా మారింది ఏది ఏమైనప్పటికీ తిరుమలగిరి మార్కెట్కు మరల జిల్లా అధికారులు స్పందించి ధాన్యం యధావిధిగా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులతో పాటు హమాలీలు కోరుతున్నారు

## వేగవంతంగా ధాన్యం సేకరణ

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మే 15, ప్రభాతవార్త**

:ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ, ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు (ఎస్), నూతనకల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరియు స్థానిక రైస్ మిల్లులను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రధానంగా ఎదురవుతున్న లారీల కొరత, హమాలీల ఇబ్బందులు మరియు అన్‌లోడింగ్ సమస్యలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా ఉండేందుకు ప్రతి మిల్లుకు ఒక ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌ను నియమించామనీ తెలిపారు. ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి అన్ లోడింగ్ వేగవంతం చేస్తున్నామని చెప్పారు. మండల స్థాయిలో కొనుగోళ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మండల ప్రొక్యూర్మెంట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, సివిల్ సప్లై మరియు పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని పేర్కొన్నారు. అకాల వర్షాల దృష్ట్యా అలర్ట్ మెకానిజం సిద్ధం చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఒకవేళ అకాల వర్షాల వల్ల ధాన్యం తడిస్తే, రైతులు ఆందోళన చెందవద్దని అటువంటి ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ ఎస్ తాసిల్దార్ హమీసింగ్, నూతనకల్ తాసిల్దార్ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు







## క్రీడాకారులు ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



**మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త**

క్రీడాకారులు ఉచిత శిబిరాలను సద్వినియోగం వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక జి జె సి గ్రౌండ్ లో ఫౌండేషన్ అధ్యక్షులు, కిట్ల దాత నూకల వేణుగోపాల్ రెడ్డితో కలిసి క్రీడాకారులకు క్రీడా కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ క్యాంపులో 250 టీషర్ట్స్, ప్రతిరోజు 5000 రూపాయల అల్పాహారం క్రీడాకారులకు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సి రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ ఆదోతు అశోక్ నాయక్, కౌన్సిలర్ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, 25 వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి కృష్ణ, ఆర్గనైజర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, గడగోజు అశోక చారి, భీమేష్, లక్ష్మణ్, సతీష్, మహేష్,, జనార్ధన్ రెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మునగాల లో ఉచిత వైద్య శిబిరం

**మునగాల ,మే 15, ప్రభాతవార్త :**



మండలం కేంద్రం లోని ఎమ్మెస్ మెడికల్స్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ విజయ్ కుమార్ (ప్రతిమ హాస్పిటల్ కాచిగూడ) ప్రజలకి మోకాళ్ళు నొప్పులు కీళ్ళవాతం, కండరాల నొప్పులు సమస్యలు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి వ్యాధులను దూరం చేయాలన్నారు. ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి అని, మాంసాహారాలు తగ్గించి శాఖాహారం తీసుకోవాలన్నారు. నొప్పులతో బాధపడేవారు వ్యాయామ సూత్రాలు పాటించి ఉపశమనం పొందాలన్నారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెస్ మెడికల్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య క్షేమానికి ఉచితంగా సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఆయన వెంట ఎమ్మెస్ మెడికల్ నిర్వాహకులు ఆలేటి మహేష్ పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**చౌటుప్పల్ మే 15 ప్రభాతవా**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం కోసం ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో యండి. పర్వీన్, యస్ కె. ఫరీన్ లకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకొని శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మరియు వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ యండి హన్నుబాయ్, 17 వ వార్డ్ కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు, షాదీ ఖానా చైర్మన్ ఎస్కె కరీం, కోఆప్షన్ మెంబర్స్ యండి బాబషరీఫ్, యస్ కె జానిబాబు, సంద గళ్ళ విజయ సతీష్ , పస్తం గంగారాములు, షాది ఖానా మాజీ చైర్మన్ ఎండి ఎజాస్ పాషా, ఎండి ఇబ్రహీంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



అన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు అద్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు యండి చోటే బాయ్, యండి వాహిద, మిర్యాల సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలను మరింత వేగవంతం చేయాలి

**చౌటుప్పల్, మే 15 ప్రభాతవా**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యమును వేగవంతంగా మిల్లులకు తరలించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ లింగోటం ధాన్యం కొనుగోలు కేంద్రం ఆయన సందర్శించారు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ఎగుమతులు, రైతుల సమస్యలను ఆయన సెంట్రల్ ఇంచార్జి ద్వారా తెలుసుకున్నారు కొనుగోలు చేసిన ధాన్యం 5, 6 రోజులైనా దిగుమతి అవుతలేదని దీనిపై సివిల్ సప్లై డిఎం తో మాట్లాడి సమస్యను వివరించారు. రెండు రోజుల్లో సమస్యను



పరిష్కరిస్తామని డి ఎం తెలిపినట్లు దామోదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నగోని వెంకటేశం, ఆకుల అశోక్, పల్చం రమేష, బాతురాజు లింగస్వామి, ఉప్పు కృష్ణ, వి. కృష్ణయ్య, సీఈవో వై రమేష్, సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు

## వంట గ్యాస్ కోసం బారులు తీరిన వినియోగదారులు

**సంస్థాన్ నారాయణపురం, మే 15 ప్రభాతవా**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారత్ గ్యాస్ కొరత తీవ్రంగా కొనసాగుతోంది. గత మూడు నెలలుగా గ్యాస్ సిలిండర్లు సమయానికి అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో పలువురు వినియోగదారులు తిరిగి కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. గ్యాస్ సరఫరా ఆలస్యంపై వినియోగదారులు ప్రశ్నించగా, పైస్థాయి నుంచి సరఫరా రావడం లేదని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సమాధానం చెబుతున్నట్లు సమాచారం.



అయితే గ్యాస్ ఏజెన్సీలు సమయానికి సరఫరా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే కొరత తీవ్రతరమైందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు

# పుర ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా పకడ్బందీ చర్యలు

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**చౌటుప్పల్, మే 15 ప్రభాతవా**



చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు స్పష్టం చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, స్థానిక ఆర్డీవో వెల్మశేఖర్ రెడ్డితో కలిసి వార్డుల వారీగా తాగునీటి సమస్యలపై కౌన్సిలర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులలో సమానంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని చైర్‌పర్సన్‌కు సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా కమిషనర్, ఏఈ క్షేత్రస్థాయిలోని వాటర్ మెన్లతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చౌటుప్పల్ పట్టణంలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని వార్డుల్లో సమృద్ధిగా నీరు ఉన్న బోర్లను గుర్తించామని మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. అవసరమైన చోట ప్రైవేట్ బోర్లను లీజుకు తీసుకోవడం జరిగిందని, అదనంగా మరో 6 నీటి ట్యాంకర్లను కూడా లీజుకు తీసుకుని ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ ఆదేశానుసారం ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకుంటూ ప్రజలకు నీటి కొరత లేకుండా మా టెక్నికల్ టీం, వాటర్ మెన్ లతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్ఓ అంజయ్య, ఏఈ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, టీడబ్ల్యూఐ సంతోష్ కుమార్, వాటర్ మెన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు

**నడిగూడెం, మే 15, ప్రభాతవార్త:**

మండలంలో ని కాగిత రామచంద్రపురం గ్రామ యువకులు ముందుకు వచ్చి సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించారు. శుక్రవారం సర్పంచ్ చక్రాల ఉమ, ఎస్సై అజయ్ కుమార్ ఈ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్సై అన్నారు. గ్రామాల్లో రక్షణ నిమిత్తం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు






## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**టియుడబ్ల్యూజే (ఐజేయు)**

**తిప్పర్తి మే 15, ప్రభాత వార్త:**



తిప్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు బద్దం జానయ్య తోటి జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులో వృత్తి నిర్వహణ రోజురోజుకు సంక్లిష్టమవుతున్న దశలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, సమస్యలను పరిష్కరించేందుకు అనువార్యంగా జర్నలిస్టులు అందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతూ అనేక సత్ఫలితాలను విజయాలను సాధించిన జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే ( ఐజేయు) మండల స్థాయి నుండి మున్సిపల్, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర శాఖలో కలుపుకొని జాతీయ స్థాయిలోని అతిపెద్ద సంఘంగా విస్తరించి గ్రామీణ ప్రాంత విలేకరులు అక్రీడేషన్ సౌకర్యం మరియు బస్సు పాసులు, ఇండ్లు మరియు ఇండ్ల స్థలాల కోసం, జర్నలిస్టుల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే దిశగా టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం విలేకరుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ పిజె విజయ్ ప్రసాద్, మహమ్మద్ రషీద్, శిరసవాడ గిరి, మహ్మద్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వామివారి మాస కళ్యాణోత్సవం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 15**



ప్రసిద్ధ హరిహర క్షేత్రం నార్కట్పల్లి మండలంలోని గోపులాయపల్లి లో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో కొండపై గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మాస శివరాత్రి సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల మాస కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోత్సరణల మధ్య శాస్త్రక్తంగా నిర్వహించబడినది. శుక్రవారం దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కార్యనిర్వాన అధికారి చిట్టెడి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో మాస కల్యాణ మహోత్సవం భక్తుల హరనామ స్మరణ మధ్యం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలోని ఘట్టాలను వేద పండితులు వివరిస్తూ లోకకల్యాణం కోసం చేస్తున్న స్వామి వారి కల్యాణం అందరికీ శుభం కలిగించాలని ఆశీస్సులు అందిస్తూ నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చక బృందం, ఆలయ సిబ్బంది,భక్తులు తీగల యాదగిరిరావు,గోపాల్ రెడ్డి దంపతులు, గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మాస కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. ఈ నెల 18న వేణుగోపాల స్వామి సన్నిధిలో రోహిణి నక్షత్రం పురస్కరించుకొని సుదర్శన హోమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు

## మహాసిమెంట్ యూనిట్4కు దక్కిన గోల్డ్ అవార్డు

**మేళ్ళచెరువు మే 15 ప్రభాతవార్త:**




స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ పరిశ్రమలో యూనిట్4 పరిశ్రమకు న్యూఢిల్లీలో జరిగిన గ్రీనెక్ ఫౌండేషన్వారి జాతీయస్థాయి కార్య క్రమములో మహాసిమెంట్కు తక్కువ విద్యుత్ వినియోగించుట, విద్యుత్ పొదుపు, కార్బన్ వ్యర్థాల తగ్గింపులో విన్నూత చర్యలు చేపట్టిన సంధ ర్భముగా గ్రీన్నిక్ ఎనర్జీ మేనేజ్మెంట్ ఎక్సెన్స్ గోల్డ్ అవార్డును గ్రీన్టెక్ వారి చేతులమీదుగా పరిశ్రమ అధికారులు సుధాకర్బాబు, ప్రకాష్ అందుకున్నారు. ఈ సంధర్భముగా శుక్రవారం పరిశ్రమలో జరిగిన సమావేశములో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కిన సంధర్భముగా పరిశ్రమ ఉద్యోగులకు, కార్మికులకు అందరికి అభినంధనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమవేశములో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**మఠంపల్లి. మే 15 ప్రభాతవార్త:**



మఠంపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్, అథ్లెటిక్స్, యోగ అనేక రకాల క్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని ఈ శిక్షణ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మఠంపల్లి గ్రామ సర్పంచ్ ఎశ మల్ల వీరలక్ష్మి పాపయ్య అన్నారు శుక్రవారం పాఠశాలలో గత 15 రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలపై శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు యేష మల్ల ముక్కంటిని వారు అభినందించారు సుమారు 130 మంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షినిస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామంలోని ఆసక్తిగల విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో క్రీడలపై శిక్షణ తీసుకొని క్రీడల్లో రాణించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బక్క మంతుల గూడెం సర్పంచ్ ఇరిగెల నరేందర్ రెడ్డి శుభోదయం యువజన సంఘం అధ్యక్షుడు జయభారత్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు చింతల నాగయ్య ఏసమల్ల రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు బాల్రెడ్డి, తుంగం రామయ్య, వీరబాబు, జయ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు కు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, మే 15, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సు లతో సహకారంతో ఇటీవల నియమించబడి బాధ్యత లు చేపట్టిన సీనియర్ కాంగ్రెస్ నాయ కులు దొంగరి వెంకటేశ్వర్లు ను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఛాంబర్ లో కలిసి ఘనంగా పూల మాలు, బొకేలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధికి కృషిచేసే ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వారి హయాంలో కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, సమ్మెట సుబ్బరాజు, ఎస్కె మన్సూర్ అలీ,ముషం సత్య నారాయణ, ఎంఏ మజీద్, పోతుల జానయ్య, ఎస్.కె బిక్షన్ సాబ్ , బొడ్డు గోవింద రావు శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్, ఎండి సోహెల్, ఇబ్రహీం,నరసింహాచారి, కొమ్ము గాని వెంకటేశ్వర్లు, రఫీ తదితరులు పాల్గొ న్నారు

## వీబీ జీ రామ్ జీ చట్టం రద్దు చేయాలి

**హుజూర్ నగర్ రూరల్, మే15, ప్రభాతవార్త :**



ఉపాధి కూలీలకు నష్టం చేసే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ డిమాండ్ చేశారు . ఐఎన్టియుసి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం, అమర్ నగర్, గోపాలపురం గ్రామాల్లోని ఉపాధి కూలీల తో మాట్లాడారు.వీబీ జీ రామ్ జీ పథకం అమలైతే జరిగే అనర్థాలను వివరించారు. వ్యవసాయ కూలీలు ,చిన్న సన్నకారు రైతులు ఉపాధికోసం పట్టణాలకు వలస వెళ్లకుండా స్వంత ఊరిలోనే ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నాటి యూపీఏ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నేటి ఎన్డీయే ప్రభుత్వం రకరకాల కొర్రీలుపెట్టి నీరు కారుస్తున్నదని ఆరోపించారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలను కల్పించి ,రోజుకూలీ రూ 700 లు ఇవ్వాలని , ఫేస్ రికగ్నైస్ గుర్తింపు నిలిపివేసి , మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ,అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, ప్రధాన కార్యదర్శి గుంటుక కరుణాకర్ రెడ్డి, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, సలిగంటి జానయ్య, చింతకాయల రాము, బాల సైదులు, చంద్రకళ,రవి పాల్గొన్నారు.

## జాతీయ ఈ గవర్నెన్స్ అవార్డుకు ఎంపికైన యాదాద్రి దేవస్థానం

**యాదగిరిగుట్ట మే 15, (ప్రభాత వార్త ):**




యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మరో అవకాశాన్ని అందుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 29వ జాతీయ ఈ గవర్నెన్స్ అవార్డుల ఎంపిక ప్రక్రియలో అవకాశం దక్కించు కుంది. దేవస్థానం తుది దశకు చేరుకుంది. న్యూ ఢిల్లీలో జరిగిన ఈ సదస్సులో దేవస్థానం కార్యనిర్వాహాది కారి భవాని శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డిజిటల్ సేవల పరివర్తన పై సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాల నుండి మొత్తం 802 దరఖాస్తులు రాగా అందులో అత్యుత్తమ పనితీరు కనబరిచిన 32 ప్రాజెక్టులను మాత్రమే ఎంపిక చేశారు.తెలంగాణ రాష్ట్రం నుండి యాదగిరిగుట్ట దేవస్థానం ఈ ఎంపికలో అవకాశం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు. రెండవ దశలో భాగంగా 2026 ఏప్రిల్ 8,19వ తేదీలలో జాతీయ అవార్డుల బృందం యాదగిరిగుట్టను ప్రత్యక్షంగా సందర్శించి డిజిటల్ సేవల అమలును పరిశీలించింది. క్షేత్రస్థాయి నివేదిక ఆధారంగా ఎంపికైన దేవస్థానం బృందం గురువారం ఢిల్లీలో జ్యూరీ సభ్యుల ముందు తుది ప్రజెంటేషన్ ఇచ్చింది.ప్రాజెక్టు మేనేజర్ వివరించిన అంశాలపై జ్యూరీ సానుకూలత వ్యక్తం చేసింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం భక్తులకు పారదర్శకమైన వేగవంతమైన సేవలను అందించేందుకు దేశ వ్యాప్తంగా వివిధ వినూత్న డిజిటల్ విధానాలను అమలు చేస్తోంది. ఆన్లైన్లో దర్శనం టికెట్లు, ప్రసాద విక్రయం,వసతిగతుల బుకింగ్ మేనే జ్మెంట్లో తీసుకువచ్చిన సాంకేతిక మార్పులు జాతీయస్థాయిలో ప్రశంసలను అందుకున్నాయి. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరి గుట్ట దేవస్థానం భక్తుల సౌలభ్యం కోసం ఐటీ రంగంలో చేస్తున్న కృషికి ఈ గుర్తింపు దక్కడం ఒక గర్వకారణం.ఈ జాతీయ స్థాయి గుర్తింపు దేవస్థాన గౌరవాన్ని మరింత పెంచిందని భక్తులు భావిస్తున్నారు.కాగా డిజిటల్ పరివర్తన ద్వారా సమర్థవంతమైన పాలనను అందిస్తున్న యాదగిరి గుట్ట దేవస్థానం ఈ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుం టుందన్నదే అధికారులు ధీమా వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట మే15 (ప్రభాత వార్త ): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతీయ ఈ గవర్నెన్స్ అవార్డుకు ఎంపికయింది.

## ఉర్దూ పాఠశాల భవన నిర్మాణానికి రూ. కోటి మంజూరు

### : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ

**నల్లగొండ, మే 15, ప్రభాతవార్త,** నల్లగొండ పట్టణంలోని మాన్యం చల్క ప్రభుత్వ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల సొంత భవన నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ. 1 కోటి ప్రభుత్వ నిధులను మంజూరు చేశారని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కత్తుల రూప వెల్లడించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కత్తుల రూప మాట్లాడుతూ.. గత 66 ఏళ్లుగా ఈ పాఠశాల సొంత భవనం లేక, కనీస వసతులు లేని ఇరుకైన అద్దె భవనంలోనే నడుస్తోందని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను గమనించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. మాన్యంచల్క పశువుల ఆసుపత్రి ప్రాంగణం లోని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడంతో పాటు రూ. కోటి నిధులు మంజూరు చేశారని వివరించారు. రెండు దశల్లో ఎనిమిది గదుల నిర్మాణం... మొదటి దశలో రూ. 40 లక్షలతో త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నా యని, రెండో దశలో మరో రూ. 60 లక్షలు విడుదల చేసి మొత్తం 8 గదుల నిర్మాణాన్ని పూర్తి చేస్తారని చైర్పర్సన్ తెలిపారు. ఉర్దూ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. మాన్యంచల్క పరిసర ప్రాంతాల్లో ఉర్దూ మాట్లాడే ప్రజలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలను ప్రైవేట్ బదులకు పంపకుండా ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లోనే చేర్పించేలా ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు, తల్లి దండ్రుల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన వాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండీ షాహిన్ తయ్యబ్, ఉపాధ్యాయులు ఫాతిమా జహీరా, సమీనా బేగం, సమీనా పర్వీన్, నాజియా నూరిన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఫర్హానా, షాహెదా, ఆసిఫా, షాజియా, నర్సింగ్బీ, నూరి, స్థానిక ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు జ్ఞానానికి గుండెకాయలు

**కట్టంగూర్, మే 15, ప్రభాతవార్త,**

గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి, జ్ఞాన వికాసానికి మూలస్తంభాలని, అవి వ్యక్తి జ్ఞానానికి గుండెకాయ లాంటివని మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కట్టంగూర్ గ్రామ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక విద్యా వారోత్సవాలలో భాగంగా.. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కట్టంగూర్ గ్రంథాలయంలో పోటీ పరీక్షల సామగ్రితో పాటు విజ్ఞానాన్ని అందించే ఎన్నో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, నిరుద్యోగ యువత, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించి, చదువు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు వీరమల్ల తారకేశ్వరి, గ్రామ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యా వీరేశం, ఉపాధ్యాయులు ఆంథోని, గఫూర్, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**.కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి..రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి..జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**నూతనకల్.. మే 15 ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి, ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.వర్షాకాలం సమీపిస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేయబడివున్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని,మిగతా ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేసి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని, మిల్లుల యందు దిగుమతికి ఉన్న లారీలను వెంటనే అన్లోడ్ చేయుటకు ఒక ఇన్చార్జి పర్సన్ ను ఏర్పాటు చేసి నిరంతరం మిల్లర్లతో మాట్లాడుతూ దిగుమతిని వేగం చేసే విధంగా చూచుటకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.వర్షాకాలం సమీపిస్తున్నందున అకాల వర్షం పడినట్లయితే ధాన్యం తడిసి రైతులు నష్టపోతారని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కాంటాలు వేగవంతం చేసి ధాన్యాన్ని ఎగుమతి చేయాలని,లారీల సప్లై కొరత ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి లారీలు ఏర్పాటు చేయుటకు తహసిల్దార్, ఎస్సై లను ఆదేశించారు.లారీలను వచ్చే విధంగా చూసి ధాన్యపు కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇంకా ఎవరైనా రైతులు ధాన్యాన్ని తూర్పార పట్టనట్లయితే తూర్పారబట్టి సిద్ధంగా ఉంచుకోవాలని కాంటాలు ఆలస్యం కాకుండా చూడాలని రైతులకు సూచించారు.మిల్లుల యందు ధాన్యపు దిగుమతి పై కోత విధించకుండా ప్రతి రైతు సోదరులు తాలుని శుభ్రం చేసేటట్లుగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు జాగ్రత్త వహించాలని లేనట్లయితే రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరగా మండలంలో గల 24 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మొత్తంగా పూర్తి చేయుటకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు, ఎంపీఓ శశికళ, జిపిఓ లు, పంచాయితీ కార్యదర్శులు, ఏఈఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అతుకుల బొంతల రోడ్లు

**గుండాల, మే 15 ప్రభాతవార్త**



: యాదాద్రి భువనగిరి జిల్లాలోనే మారుమూల ప్రాంతంగా ఉన్న గుండాల మండలంలో రహదారుల దుస్థితి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నప్పటికీ, గుండాల మండలంలో మాత్రం రోడ్ల పరిస్థితి చూసిన ప్రజలు "ఇదేనా అభివృద్ధి?" అంటూ ప్రశ్నిస్తున్నారు. మండలంలోని ప్రధాన గ్రామీణ రహదారులు గుంతలతో నిండిపోయి, కంకర తేలి, అతుకుల బొంతలుగా మారిపోవడంతో ప్రయాణం అంటే ప్రజలకు ప్రాణాలతో జూదంగా మారింది. నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లేందుకు అరగంటకు పైగా సమయం పడుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది

**ఏ కొద్దిపాటి వర్షం వచ్చిన చెరువులను తలపించాల్సిందే..**

వర్షం పడితే రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో లోతు అంచనా వేయలేక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎండకాలంలో బయటకు తేలిన కంకర, దుమ్ముతో ప్రయాణం మరింత దుర్భరంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజూ గాయాలతోబయటపడుతుండగా, ఆటోలు, బస్సులు తరచూ చెడిపోతున్నాయి.మండల కేంద్రం నుంచి గంగాపురం మీదుగా సూర్యాపేట,జనగామ ప్రధాన రహదారి వరకు వెళ్లే మార్గం పూర్తిగా దెబ్బతిన్నది. గుండాల నుంచి నూనెగూడెం మీదుగా సూర్యాపేట,జనగామ క్రాస్ రోడ్ వరకు ఉన్న రహదారి ప్రయాణానికి ఇబ్బంది గా మారింది. సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి మరిపడగ మీదుగా వెళ్లే రహదారి, రామారం క్రాస్ రోడ్ నుంచి సీతారాంపురం మీదుగా అనంతారం వెళ్లే మార్గం, జామచెట్లబావి క్రాస్ రోడ్ నుంచి తుర్కలశాపురం మీదుగా దేవరుప్పుల వరకు ఉన్న రహదారులు గుంతల మయంగా మారాయి. జామచెట్లబావి నుంచి కొండాపురం మీదుగా రామారం వెళ్లే రహదారి, అంబాల గ్రామానికి వెళ్లే మార్గం కూడా ప్రమాదాలకు కేంద్రాలుగా మారాయి. ప్రధానంగా తుర్కలశాపురం నుంచి జామచెట్లబావి క్రాస్ రోడ్ మీదుగా మోత్కూర్ వెళ్లే రోడ్డు అత్యంత దారుణంగా మారింది. రోడ్డు మొత్తం కంకర తేలి రాళ్ల గుట్టలా మారిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, ఈ రహదారిపై ప్రయాణించలేక గ్రామస్తులు ఐదు కిలోమీటర్లు అదనంగా తిరిగి పాచిల్ల గ్రామం మీదుగా మోత్కూర్ వెళ్లాల్సి వస్తోంది. ఈ రహదారులపైనే ప్రతి రోజు విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణిస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ఆటోలు, బస్సుల్లో నరకయాతన అనుభవిస్తున్నారు. గర్భిణులు, వృద్ధులు ఆసుపత్రులకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్లు గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. రైతులు పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించేందుకు అధిక రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోంది. పాలు, కూరగాయలు, ధాన్యం తరలించే వాహనాలు తరచూ గుంతల్లో ఇరుక్కుపోతున్నాయి.

**నిత్యం ప్రమాదాలే.**

.రోడ్ల దుస్థితి కారణంగా మండలంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో జారి పడటం నిత్యకృత్యంగా మారింది. పలుమార్లు ప్రాణాపాయ ఘటనలు జరిగినప్పటికీ అధికారులు మాత్రం కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేకెత్తిస్తోంది. దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేదని చెబుతున్నారు. కొన్నిచోట్ల మరమ్మతుల పేరుతో మట్టి వేసి వదిలేయడంతో రెండు రోజులకే మళ్లీ గుంతలు బయటపడుతున్నాయని ఆరోపిస్తున్నారు.వెంటనే ప్రత్యేక నిధులు విడుదల చేసి గుండాల మండలంలోని ప్రధాన రహదారులను పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. రోడ్డు ప్రయాణం అంటేనే భయం వేస్తోంది.. బీటీ రోడ్డు నుంచి గ్రామాలకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందటూ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలిగించకూడదు

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**భూదాన్ పోచంపల్లి,మే15, ప్రభాత వార్త:**

జిల్లాలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని జూలూరు పిఎసిఎస్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అనురాగ జయంతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియపై అధికారులను, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో ఎంత ధాన్యం ఉన్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోలును కొనసాగించాలని రోజుకు ఎన్ని లారీల ధాన్యం లోడింగ్ చేసి పంపుతున్నారని, లారీలు తక్కువగా రావడం వల్ల కాంటాక్ట్ ప్రక్రియ ఏమైనా ఆలస్యం జరుగుతుందా రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చిన తర్వాత ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, జూలూరు సర్పంచ్ కాసుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్దే నూతన పాలకవర్గం లక్ష్యం

**గత పాలక వర్గం పనులపైనే ఏసీబీ తనిఖీలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్**



**మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త**

: గత పాలక వర్గం సమయంలో జరిగిన అవకతవకల పైనే ఇటీవల ఏసీబీ తనిఖీలు జరిగాయని, కొత్తగా కొలువుదీరిన తాము పట్టణ అభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుదా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చి మూడు నెలలు మాత్రమేనని, ఇటీవల ఏసీబీ తనిఖీల్లో బయటపడిన అవకతవకలకు మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గత పాలక వర్గ హయాంలో జరిగిన అవకతవకలు నిర్లక్ష్యం పైనే ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు పేర్కొన్నారు. అవినీతి అక్రమాలలో నూతన పాలకవర్గనికి ప్రమేయం లేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు కోసం ప్రత్యేక దృష్టి పెట్టామని, సుమారు 10 కోట్ల వరకు వసూలు చేశామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలే ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్న వారు, వివిధ బకాయిలు వసూళ్లకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుధ్య చర్యల్లో భాగంగా చెత్త సేకరణకు ఇంటింటికి ఆటో తిప్పుతున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డు నిర్వహణను నేరుగా మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ కార్యాలయం సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షిస్తున్నారని అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. ఏసీబీ దాడుల గురించి ప్రజలు అపోహపడొద్దని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యత అన్నారు

# వైద్య ఆరోగ్య సేవలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :**

జిల్లాలో వైద్య ఆరోగ్య సేవల పనితీరుపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ వైద్య విధాన పరిషత్, వైద్య విద్యా విభాగం, తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ప్రత్యక్షంగా సమావేశమై ఆరోగ్య కేంద్రాల నాణ్యత ప్రమాణాల ధ్రువీకరణ, పరీక్షా సేవలు, ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు, చట్టబద్ధ సమావేశాల నిర్వహణ, గర్భిణుల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు నిర్వహిస్తున్న మూడో, నాలుగో వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య, క్షయ వ్యాధి గుర్తింపు లక్ష్యాలు, అసంక్రమణ వ్యాధుల పరీక్షలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, బాలల ఆరోగ్య నివేదికలపై సమీక్ష చేపట్టారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రాంతీయ ఆసుపత్రులు, సామూహిక ఆరోగ్య కేంద్రాల్లో బాహ్య రోగులు, అంతర్గత రోగులు, ప్రసవ సేవలు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మహిళ కార్యక్రమాలు, గర్భస్థ శిశు వైద్య పరీక్షలు, వైద్య పరికరాల లోపాలు, రసాయన ద్రవ్యాల కొరతలపై పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అసంక్రమణ వ్యాధుల గుర్తింపు కార్యక్రమంలో వెనుకబడిన ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిక చేసిన ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాల సిద్ధత పూర్తి చేసి, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు కనీసం ఎనభై శాతం మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.జిల్లాలో కొనసాగుతున్న క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ, జిల్లావారీగా క్యాన్సర్ పరీక్షలు, వ్యాధిగ్రస్తుల సంఖ్యపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్టలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల, వంద పడకల ఆసుపత్రి, చౌటుప్పల్ సామూహిక ఆరోగ్య కేంద్రం, రామన్నపేట సామూహిక ఆరోగ్య కేంద్రం, భువనగిరి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎటువంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఎం.ఎస్. చిన్న నాయక్, అధికారి డాక్టర్ పాండు నాయక్, ఆలేరు సామూహిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్వప్న రాథోడ్, రామన్నపేట సామూహిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్వేత ప్రియాంక, ఇంజినీరింగ్ అధికారులు, కార్యక్రమ అధికారులు, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 15

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలలో ఇంటర్మీడియట్ లో చేరడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ను టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల కట్టంగూర్ నార్కెట్పల్లి లో శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. కళాశాలకు మొత్తం 360 మంది విద్యార్థులను కేటాయించగా 31 మంది హాజరైనారని 86.3 విద్యార్థులు పరీక్షలు వ్రాసారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షను ప్రశాంతంగా నిర్వహించామని అన్నారు.

## స్నేహితుడికి అండగా తోటి విద్యార్థులు

డిండి, మే 15, ప్రభాతవార్త,



కష్టాల్లో ఉన్న తోటి స్నేహితుడిని ఆదుకోవడానికి బాల్య మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. వారం రోజుల వ్యవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయి తీవ్ర పుట్టెడు దుఃఖంలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి తామున్నామంటూ భరోసా ఇచ్చారు. స్థానిక వివరాల ప్రకారం... డిండి గ్రామానికి చెందిన కూరాకుల రేణు తల్లిదండ్రులు వారం రోజుల వ్యవధిలోనే కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న రేణు బాల్య స్నేహితులు, డిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (శ్రీబీ) 201112 పదో తరగతి బ్యాచ్ మిత్రులు స్పందించారు. శుక్రవారం రేణు నివాసానికి చేరుకున్న స్నేహితుల బృందం, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం తమ వంతు సహాయంగా సేకరించిన రూ. 22,000/ (ఇరవై రెండు వేల రూపాయల) నగదును ఆర్థిక సహాయంగా రేణుకు అందజేశారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన స్నేహితుడికి, తామంతా ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఈ సందర్భంగా మిత్రులు ధైర్యం చెప్పారు. కష్టసమయంలో స్పందించి ఆర్థిక సహాయం చేసిన బాల్య స్నేహితులపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, మే 15, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన చిన్నారుల వేడుక సందడి నెలకొంది. కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ నాయకులు పోడిచేటి కృష్ణ గౌడ్ మంజుల దంపతుల చిన్నారుల నూతన వస్త్రాలంకరణ వేడుకకు నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదిక వద్దకు చేరుకున్న ఆయనకు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, పందెనపల్లి సర్పంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మాజీ ఎంపిటీసీలు మాద పద్మయాదగిరి, ఐతగోని రూప్సీ నరసింహగౌడ్, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని రూప్సీ నర్సింహగౌడ్, కొంపెల్లి యాదయ్యగౌడ్, మర్రి రాజరత్నం, బుచ్చాల వెంకన్న గౌడ్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్, కొంపెల్లి సైదులు గౌడ్, కాపు గంటి నరేష్, వార్డు సభ్యులు ఐతగోని సైదులు గౌడ్, కాసుగు శ్రీను, ఐతగోని సైదమ్మ, ముశం లావణ్య ఉమేష్, ఎరుకల శిథర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, మైనం ఉమా అంబేద్కర్, పార్టీ నాయకులు పోడిచేటి సైదులు గౌడ్, తేలు వసంత, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, ఈసం లింగయ్య, మద్దెల గణేష్, మేడి విజయ్ కుమార్, కోలా భోలేషావలీ బాబా, నర్సింగ్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## బొందుగులలో నిరసన సమ్మె

రాజాపేట, మే 15 ప్రభాతవార్త



దేశవ్యాప్త సమ్మె సమ్మెలో భాగంగా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో శుక్రవారం పనిచేస్తూ ఉపాధి కార్మికులు నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హామీని కొన సాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా చెరువులో పూడికతీత గట్ల నిర్మాణాలు మట్టి పనులు రహదారులు కాలువ నిర్మాణం, అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్న కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికుల పొట్ట గొట్టే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి బివి రాంజీ పథకం తెచ్చి కొత్త కొత్త జీవోలతో కార్మికులను పనికి దూరం చేస్తున్నారు పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు చేసి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు చేసిన పనికి కూలి అంతా వస్తుందో చెప్పకుండా వారంభారం డబ్బులు ఇవ్వకుండా కార్మికులను అవస్థలు పాలు చేస్తున్నారు ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కార్యదర్శి కట్ట రవికుమార్, మండల గౌరవ అధ్యక్షులు గొల్లూరి ప్రభాకర్, కట్ట శ్రీకాంత్, ముక్కాపూసయ, కొమ్ము ఎల్లమ్మ, కొల్లూరు పుష్ప, ముక్క సోమరాజవ్వ, గురిజాకుంట ప్రమీల, బోయిని అరుణ, బల్లి సుగుణ, రేణుక, ముక్క ఉమా, ఉప్పరివాని యేసయ్య, కార్మికులు పాల్గొన్నారు. జీవోను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 90 నిధులు కేటాయించాలని పట్టణ పేదలకు ఉపాధి పని పెంచాలని ఈ సందర్భంగా పాల్ డిమాండ్ చేశారు

## బండి భరత్ ను అరెస్టు చేసి, సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలి

రాజాపేట మే 15 ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథుని అరెస్టు చేయాలని రాజపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో నిరసన కార్యక్రమం సిపిఐ పార్టీ చేపట్టారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

తుర్కపల్లి ,మే 15 ప్రభాతవార్త

తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంకు ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. శుక్రవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో మాట్లాడుతూ 2026 27 ప్రవేశాల కొరకు ఆన్లైన్ మీసేవ ద్వారా మే 13 నుండి మే 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 27వ తేదీన సంస్థ నోటీస్ బోర్డుపై ప్రదర్శించబడుతుందని అన్నారు. ధ్రువపత్రాల ధ్రువీకరణ ప్రవేశప్రక్రియ పూర్తి చేయడం 28 నుండి మే 30 వరకు జరుగుతుందని అన్నారు. సీట్ల కేటాయింపు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లోని మెరిట్, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ల నిబంధనల ఆధారంగా ఉంటుందని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్లమాధ్యంలో ఉచిత విద్య వందమంది బాలికలకు బాలికల కల హాస్టల్లో ఉచిత ప్రవేశం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, ఈ ఏ పి సి ఈ టి ,నీట్ కోచింగ్, ఫిజిక్స్ వల్ల, కాన్ అకాడమీ వంటి డిజిటల్ ప్లాట్ఫారం లకు, ఉచిత ఆన్లైన్ యాక్సిస్ కెరియర్ కౌన్సిలింగ్ బాలికలకు హాస్టల్ సదుపాయము మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ డ్యూటీ అండ్ వెల్నెస్ రంగాల్లో వృత్తి విద్యా కోర్సులు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్లు పనివేల తర్వాత వివిధ సహా పార్టీ కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం లభిస్తుందని అన్నారు. మీ కలలను సహకారం చేసే ప్రతి ఉన్నత విద్యాసంస్థలు భాగమై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## వివాదములో ఉన్న దారి, భూమిని విక్రయిస్తున్న సాల్వో ఇండస్ట్రీస్ లిమిటెడ్

రాజాపేట, మే 15 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామములో సర్వేనెంబరు 322/4 లోని సాల్వో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అక్రమంగా ప్లాట్లు విక్రయం జరుగుతూ అమాయకులను మోసం చేస్తున్నారని పలువురు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సాల్వో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద 2023 సంవత్సరంలో డిటిసిపి హైదరాబాద్ వారి నుండి టి.ఎల్. పి. నంబర్ . 161/2023/హెచ్ 70.59 సెంట్స్ లేఅవుట్ పర్మిషన్ తీసుకున్నారని వివరించారు. ఈ లేఅవుట్ కు సంబంధించిన దారి 0.24 గుంటలు 2020లో బాగస్థుల మధ్య వివాదం వలన ఆలేరు కోర్టులో సివిల్ వివాదములో ఉన్నదని తెలిపారు. వీశ్5/2020 ఈ లేఅవుట్ భూమి హద్దు దారుల శ్రీనాథ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు 70.59 సెంట్స్ సర్వే డిమార్కేషన్ సర్టిఫికెట్ చెల్లదు అని తెలంగాణ హైకోర్టు డబ్ల్యూ పి నంబర్ 9691/2024 ద్వారా ఆశ్రయించినట్లు వివరించారు. ఈ వివాదాము పై తెలంగాణా హైకోర్టువారు స్టే ఇచ్చినారని, క్రాని ఇప్పుడు సాల్వో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రజలకు లేఅవుట్లో ప్లాట్లు విక్రయించుచున్నారని తెలిపారు. అమాయక ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ చే శంకుస్థాప

రాజాపేట, మే 15 ప్రభాతవార్త



రాజపేట మండలం పాము కుంట గ్రామంలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం రాజపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమం

రాజాపేట మే 15 ప్రభాతవార్త



రాజపేట మండలం పాముకుంట గ్రామంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బడే ఉపేంద్రమ్మ నూతన గృహప్రవేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, సర్పంచులు మండల మహిళా నాయకులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆశీర్వదించిన తండు సైదులు గౌడ్

కట్టంగూర్, మే 15, ప్రభాతవార్త,

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గౌడ యువజన సంఘం నాయకులు పోడిచేటి కృష్ణ గౌడ్ మంజుల దంపతుల చిన్నారులు చరణ్ తేజ వంశీల నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా గౌడ సంఘం నాయకులు తండు సైదులు గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించినారు. ఈ సందర్భంగా కట్టంగూరు విచ్చేసిన తండు సైదులు గౌడ్ కు గౌడ యువజన సంఘం ఆధ్వర్యం లో పలువురి యువకులు ఘనంగా స్వాగతం పలుకుతారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ యువజన సంఘం నాయకులు జనార్దన్ గౌడ్, కట్టంగూర్ గౌడ్ యువజన సంఘం నాయకులు ఎరుకల లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.